J/NELLORE/003/24-26 R.N.I.No.25359/74 పేజీలు : 20

THE BEST TELUGU WEEKLY OF NELLOREANS



# లాయర్

సంపుటి : 43 సంచిక : 47 26.04.2024, శుక్రవారం వెల : రూ. 5 /- వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంపాదకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి




## వందనం..
## ఆత్మీయ అభినందనం!

మీ పథం అనుసరణీయం
మీ ప్రస్థానం ఆచరణీయం
మీ నిబద్ధత ఆదర్శనీయం
మీ సమర్థత అనిర్వచనీయం
మీ ఘనత అభినందనీయం.

నాకు దైవ సమానులు, మార్గదర్శకులు,
నిత్యం నా శ్రేయస్సును కాంక్షించే
మాన్యమహోదయులు, మానవీయమూర్తులు
పెద్దలు, పూజ్యులు


**శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు**

భారత ప్రభుత్వం నుండి
అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారం

**పద్మవిభూషణ్**


అందుకున్న ఆనందసమయంలో
**మా ఆత్మీయ అభినందనలు.**

**డాక్టర్ కే.కృష్ణకిషోర్**
డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థలు
ఆంధ్రప్రదేశ్.



# స్థితప్రజ్ఞతకు 'పద్మ'విభూషణం





**మన నెల్లూరు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక ముప్పవరపు వెంకయ్యనాయుడు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకోవటం మనమంతా గర్వించే విషయం. అయితే ఈ పురస్కారం ఆయనకు రాత్రికి రాత్రే వచ్చింది కాదు. ఏదో గాలివాటాన ఇచ్చింది కాదు. 75 వసంతాలకు చేరువవుతున్న వారి జీవన ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు. ప్రతి అడుగులోనూ ఎన్నో ముళ్ళు. ఓ సాధారణ నెల్లూరు పల్లె రైతు బిడ్డ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ప్రస్థానం వెనుక ఎన్నో మైలురాళ్ళు. తెలుగు తనానికి నిండైన రూపంతో... రాళ్ళను పువ్వులను ఒకే విధంగా స్వీకరిస్తూ... సమయ పాలనకు పట్టంకడుతూ... సంభాషణా చాతుర్యంలో మధ్యాహ్న మార్తాండుడిగా ప్రకాశిస్తూ... విశిష్టమైన వ్యక్తిత్వంతో, విలక్షణమైన సేవా మార్గంలో ముందుకుసాగి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిన ఆయన జీవితం ప్రతి అడుగు ఓ స్ఫూర్తి మంత్రం.**



**'పద్మవిభూషణ్' పురస్కారం అందుకున్న వెంటనే, తన రాజకీయ గురువైన 'భారతరత్న' లాల్‌కృష్ణ అడ్వాణీ ఇంటికి వెళ్లి తనకి దక్కిన గౌరవాన్ని చూపించి మురిసిపోతున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు**



**తన కుమార్తె దీపా వెంకట్ ఇమ్మణ్ణి, మనుమడు విష్ణు ఇమ్మణ్ణిలతో సహా అడ్వాణీని కలుసుకున్న భారత 13వ ఉపరాష్ట్రపతి 'పద్మవిభూషణ్' వెంకయ్యనాయుడు**

నెల్లూరుకు దగ్గరలోని ఓ కుగ్రామం, సాధారణ రైతు కుటుంబం. పెద్దగా చదువుకున్నవారు లేరు. రాజకీయాల గురించి అస్సలు అవగాహనే లేదు. అలాంటి కుటుంబంలో ఓ బిడ్డ పుట్టాడు. పుట్టిన వెంటనే లాయరును చేయాలని తల్లి కలలు గనింది. పొత్తిళ్ళ బిడ్డగా ఉండగానే ఒంటరిని చేసి వెళ్ళిపోయింది. తల్లి మరణం వల్ల తండ్రి మనసు కూడా వికలమైంది. అలాంటి పరిస్థితుల్లో అమ్మమ్మ లాలనలో, తాత గారి పాలనలో పెరిగిన ఆ బిడ్డ ఒక రోజు భారత దేశ గ్రామాలకు ఓ మార్గాన్ని చూపిస్తాడని ఎవరూ ఊహించలేదు, రెండో అతిపెద్ద రాజ్యాంగ పదవిలో దేశాన్ని ముందుకు నడుపుతాడని అనుకోలేదు, భారతదేశ రెండో అత్యున్నత పౌర పురస్కారాన్ని పొంది నెల్లూరు ఖ్యాతిని ద్విగుణీకృతం చేస్తాడని భావించలేదు. కానీ వెంకయ్య విషయంలో అది జరిగింది. చౌటపాలెంకు చెందిన రంగయ్య కొడుకు వెంకయ్య, ఈరోజు భారతదేశ కీర్తి కిరీటం.

చిన్నతనం నుంచే వెంకయ్యనాయుడు మంచి విద్యార్థి. చదువులతో పాటు ఆట పాటల్లోనూ చాలా చురుగ్గా ఉండేవారు. ఆటల మీద ఆయన ఆసక్తే వారిని ఆర్.ఎస్.ఎస్. దిశగా నడిపించిందని చాలా మందికి తెలియదు. కబడ్డీ ఆట ఆడేందుకు తొలిగా ఆర్.ఎస్.ఎస్.లో ఆయన చేరారు. అక్కడ నుంచి వారి సిద్ధాంతాలు, భావాలకు ఆకర్షితుడై, నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకుని ముందుకుసాగారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. ఆ తర్వాత ఎమర్జెన్సీ సమయంలో జైలు శిక్షను అనుభవించారు. ఆ తర్వాత రాజకీయాల వైపు ఆకర్షితులయ్యారు. ఎమ్మెల్యేగా తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి, అంచెలంచెలుగా ఎదిగి రాజ్యసభ సభ్యునిగా, కేంద్రమంత్రిగా, ఓ జాతీయ పార్టీకి అధ్యక్షుడిగా, భారత ఉపరాష్ట్రపతిగా అనేక బాధ్యతలను నిర్వర్తించి, ప్రతి పదవికి తనదైన రీతిలో వన్నె తీసుకొచ్చారు.

ఈ ప్రస్థానం మాత్రమే ఆయనకు పద్మవిభూషణ్ రావటానికి కారణం కాదు. అంతకుమించిన ఎన్నో అంశాలు వారి వ్యక్తిత్వానికి వన్నె తీసుకొచ్చాయి. అందులో మొదటిది సమయపాలన. వారి విద్యార్థి జీవితంలో కావచ్చు, ఆ తర్వాత రాజకీయ జీవితంలో కావచ్చు, వారు కార్యక్రమానికి ఆలస్యంగా వచ్చిన సందర్భం ఒక్కటైనా లేదంటే ఆయన సమయానికి ఇచ్చే విలువ తెలుస్తుంది. అంతేకాదు ఉపరాష్ట్రపతిగా పెద్దల సభకు సమయ పాలన నేర్పిన ఘనత వారి సొంతం.

ఇక సంస్కృతి, సంప్రదాయాలు, మాతృభాషకు వారు ఇచ్చే గౌరవం వారి వ్యక్తిత్వానికి వన్నె తీసుకొచ్చిన మరో ఆభరణం. అది వారి ఆహార్యంలో కనిపిస్తుంది. వారి మాటల్లో అవగతమౌతుంది. 8 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలిగే వారు తమ మాతృభాష తెలుగుకే కాదు, అన్ని భాషలకు ఇచ్చే గౌరవం మహోన్నతమైనది. ప్రతి ఒక్కరూ మాతృభాషను గౌరవించి తీరాలన్న ఆయన మాటల వెనుక లోతు, అమ్మపాల కమ్మదనం తెలిసిన వారెవరికైనా ఇట్టే అర్ధమౌతుంది.

వారిలో విజ్ఞత, ప్రజల ఆకాంక్షలను ఔపోసన పట్టిన మనస్తత్వం బహుశా ఈ తరం రాజకీయనాయకుల్లో అరుదుగా కనిపిస్తుంది. పదవి వచ్చిందంటే చాలు, తాము అందరికంటే గొప్ప అనుకునే పరిస్థితుల్లో ప్రజల కోసం వారు ఆలోచించినంతగా ఎవరూ అలోచించలేదు. అందుకే కేంద్ర మంత్రిగా గ్రామీణ ప్రాంతాలను పట్టణాలతో కలుపుతూ రోడ్డు వేయాలన్న వారి ఆలోచన అనతి కాలంలోనే కార్యరూపం దాల్చింది. పల్లెల్లో ఉద్యోగాలు చేస్తూ, తమ పిల్లల్ని అక్కడ ఉంచడానికి కూడా ఇష్టపడని వారు ఉన్న ఈ రోజుల్లో, పల్లెలకు రహదారులు వెయ్యాలన్న ఆలోచన ఆయనకి తప్ప ఎవ్వరికీ రాలేదు. అందుకే ఈరోజు గ్రామీణాభివృద్ధిలో గ్రామసడఖ్ యోజన కీలకపాత్ర పోషించింది. ఈరోజు గ్రామాలకు అభివృద్ధి మార్గాలుగా ఈ రోడ్లు మారాయి. ఎంతోమంది ప్రాణాలను కూడా కాపాడగలిగాయి. ఇదంతా వారి ఒక్క ఆలోచనతోనే సాధ్యమైంది.


వ్యక్తిత్వంలో విశిష్టతతో పాటు వ్యవహారశైలిలో వారి సౌమ్యత గురించి రాజకీయనాయకులకు బాగా తెలుసు. ఓ బిల్లు ఆమోదం పొందాలంటే ముందు చర్చ జరగాలి. చర్చ జరగాలంటే సహృద్భావ వాతావరణం కావాలి. అలాంటి వాతావరణం కోసం ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా వారు ప్రయత్నించిన తీరు అన్ని పార్టీల నాయకులకు తెలుసు. దేశం ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ఆయన అక్కడే ఉండి పరిష్కారం అయ్యే వరకూ కృషి చేసేవారు. ఇక రాజ్యసభ ఛైర్మెన్‌గా అన్ని పక్షాలతో మాట్లాడి, ఎన్నో బిల్లుల ఆమోదానికి వారు చేసిన కృషిని చరిత్ర ఎప్పటికీ మరచిపోలేదు. ఆర్టికల్ 370 రద్దు వంటి బిల్లులు కూడా అందులో ఉన్నాయి.

వెంకయ్యనాయుడు నిజాయితీకి నిలువెత్తు సంతకమే కాదు, నిబద్ధతకు కొండంత నిదర్శనం కూడా. అందుకే ఎన్ని సందర్భాల్లో పార్టీ మారమని ఎన్ని సలహాలు వచ్చినా, అభిమానించే నటుడు పార్టీ పెట్టినా, మంత్రి పదవి ఇస్తానని చెప్పినా పార్టీ మారే ప్రయత్నం చేయలేదు సరి కదా, మీ పార్టీలో ఉంటూ మంత్రి పదవి తీసుకోండి అని చెప్పినా అంగీకరించలేదు. 45ఏళ్ళ రాజకీయ జీవితంలో అధికారంలో ఉన్నది కేవలం 10 నుంచి 15 ఏళ్ళే. కానీ ఆ అధికారం వచ్చే వరకూ గడిపిన 25 ఏళ్ళు వారి నిజాయితీని మనకు తెలియజేస్తుంది. రోజుకో పార్టీ మారే నాయకులను చూస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి వ్యక్తులు బహుశా మనకు అరుదుగానే కనిపిస్తారు.

వారి జీవితంలో సిద్ధాంతపరమైన విబేధాలే తప్ప, వ్యక్తిగతంగా వెంకయ్యను అభిమానించని వారు లేరంటే అతిశయోక్తి కాదు. మన సంస్కృతికి గౌరవాన్ని ఇస్తూ న్యూఢిల్లీలో ఆయన నిర్వహించే పండుగ కార్యక్రమాలకు హాజరయ్యే అన్ని పార్టీల నాయకులే ఇందుకు సాక్ష్యం. ఆయన ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు కూడా ఎన్డీయేకు ఉన్న ఓట్ల కంటే అధికంగా సాధించటం వెనుక కారణం కూడా ఇదే. అందుకే వెంకయ్య అంటే ఓ పార్టీకి మాత్రమే చెందిన రాజకీయ నాయకుడు కాదు. యావత్ దేశానికి చెందిన ప్రజా నాయకుడు. అందుకే ప్రజల ఉపరాష్ట్రపతిగా పదవికి వన్నె తీసుకొచ్చారు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని శాంతి విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన వారి వ్యక్తిత్వం తెలుగు వారికి గర్వకారణం. సాధారణంగా ఉపరాష్ట్రపతి అనగానే ఇంటి పట్టున హాయిగా గడిపే అవకాశం ఉంది. కానీ అంతటితో సంతృప్తి చెందితే ఆయన వెంకయ్య ఎందుకు అవుతారు. ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి మరీ ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. అలుపు లేకుండా పనిచేస్తూ, నిరంతరం ప్రయాణాలు, ప్రసంగాలతో నిత్య చైతన్యశీలి అనే పేరును సార్థకం చేసుకున్నారు. అనేక కాలేజీలు, పాఠశాలలు తిరిగి యువతను చైతన్యవంతం చేస్తూనే ఉన్నారు. ఉపరాష్ట్రపతి పదవి నుంచి విరమణ పొందిన తర్వాతకూడా పెదవి విరమణ లేదంటూ.. ఇంకా అలుపెరుగకుండా వారి ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.

ఇన్ని విశేషతలే వెంకయ్యనాయుడుని పద్మవిభూషణ్ వరించి రావటంలో ఎలాంటి ఆశ్చర్యమూ లేదు. ఎన్నో పదవులను అలంకరించి వాటికి వన్నె తీసుకొచ్చిన వెంకయ్యనాయుడు, ఏనాడూ అహంకారాన్ని దరి చేరనీయలేదు. విజయాలను, పరాజయాలను, అధికారాలను, ప్రజల ఆకాంక్షలను ఒకే విధంగా స్వాగతించి, ఒకే గొంతుకతో వినిపించిన ముప్పవరపు వెంకయ్యనాయుడుకు.. **'శతమానం భవతి'!.**

## నా చివరి శ్వాస వరకూ దేశమాత సేవలోనే...



**వెంకయ్యనాయుడు**

భారతదేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం "పద్మవిభూషణ్"ను వినమ్రంగా, సంతోషంగా స్వీకరించాను. రైతులు, మహిళలు, యువత సహా నవభారత నిర్మాణంలో భాగస్వామ్యం వహిస్తున్న ప్రతి ఒక్కరికీ సగర్వంగా ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్, నెల్లూరుజిల్లాలోని ఒక మారుమూల కుగ్రామానికి చెందిన రైతుబిడ్డనైన నేను ఇంత గొప్ప గౌరవానికి అర్హుడను అవుతానని నా జీవితంలో ఎప్పుడూ అనుకోలేదు. గ్రామీణ నేపథ్యం నుంచి మొదలైన నా ప్రజా ప్రస్థానం అనేక సుదీర్ఘ పోరాటాలు, సవాళ్ళు, సమస్యల మధ్య సాగింది. ఈ గమనంలో ఎదురైన అనేక ప్రతికూలతలను, ఇబ్బందులను అధిగమించి భారతదేశ రెండో అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన ఉపరాష్ట్రపతిగా దేశ ప్రజలకు సేవలు అందించటం భగవంతుని దయగా... నా జీవితపర్యంతం కట్టుబడిన నిబద్ధత, సిద్ధాంతాలకు లభించిన ప్రతిఫలంగా భావిస్తాను.

సమాజం పట్ల నిబద్ధత, ప్రజా జీవితంలో విలువలకు కట్టుబడి ఉండేందుకు నేను చేసిన వినమ్రపూర్వకమైన కృషికి గుర్తింపుగా ఈ గౌరవాన్ని నేను భావిస్తున్నాను. ఈ సందర్భంగా నాకు ప్రతి అడుగులోనూ శక్తిని, ధైర్యాన్ని అందించిన భగవంతునికి ప్రణతులు అర్పిస్తూ, ఈ గౌరవాన్ని అందించిన భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

చివరిశ్వాస వరకూ దేశమాత సేవలో జీవితాన్ని సార్థకం చేసుకోవాలన్న నా సంకల్పానికి ఈ పురస్కారం మరింత శక్తిని, విశ్వాసాన్ని అందించింది.

జైహింద్!

**(ముప్పవరపు వెంకయ్యనాయుడును 'పద్మవిభూషణ్' పురస్కారంతో భారత ప్రభుత్వం గౌరవించిన సందర్భంగా సామాజిక మాధ్యమాల వేదికగా ఆయన ప్రతిస్పందన)**

J/NELLORE/003/24-26 R.N.I.No.25359/74 పేజీలు : 20




THE BEST TELUGU WEEKLY OF NELLOREANS

# లాయర్

సంపుటి : 43 సంచిక : 47 26.04.2024, శుక్రవారం వెల : రూ. 5 /- వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంపాదకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

# ఆ జనమే జగన్ నమ్మకమా?



## గత ఎన్నికలలో 'మా భవిష్యత్తు నువ్వే జగన్' అన్నవాళ్ళు ఇప్పుడేమంటున్నారు?

"మా నమ్మకం నువ్వే జగన్"

ఇదీ వైసీపీ ప్రచార అస్త్రం.

జగనే తమ నమ్మకమని, మళ్ళీ జగనే అధికారంలోకి రావాలని, జగన్ వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నది, పేద బడుగు బలహీన వర్గాల ఆకాంక్షగా జోరుగా, జోష్‌గా చెప్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది అధికార పార్టీ వైసీపీ.

"మా నమ్మకం నువ్వే జగన్" అన్నది ఒక వర్గం అభిప్రాయమైతే మరి మిగిలిన వర్గాలు ఏమనుకుంటున్నాయి? 16 లో


- ప్రభుత్వ ఉద్యోగులలో, ఉపాధ్యాయులలో అసంతృప్తి
- ఇసుక, మైనింగ్, మద్యం వ్యాపారులలో ఆగ్రహం
- మద్యపాన ప్రియులలో అసహనం
- చేసిన పనులకి బిల్లులు రాని కాంట్రాక్టర్లలో ఆక్రందన
- పథకాలు అందని కుటుంబాలలో ఆక్రోశం
- పెట్రోల్, డీజిల్ వినియోగదారులలో ఆందోళన
- అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలలో అలజడి
- పెరిగిన పన్నులు, కరెంటు బిల్లులతో సామాన్య ప్రజలలో ఆవేదన
- నిర్లక్ష్యానికి గురైన సొంత సామాజికవర్గంలో అయోమయం

## 'పద్మవిభూషణు'డైన మన వెంకయ్య



ఏప్రిల్ 22న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి 'పద్మవిభూషణ్' పురస్కారాన్ని అందుకుంటున్న నెల్లూరు ముద్దుబిడ్డ మన వెంకయ్యనాయుడు


జై శ్రీరామ్ శ్రీ గణేశాయనమః ఓం సాయిరామ్







## శ్రీ యోగాంజనేయస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా వార్ల

## 16వ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వానము

కొత్తూరు గ్రామం, ఇందుకూరుపేట మండలం, నెల్లూరుజిల్లా.

స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఉత్తరాయణం చైత్రమాసం కృష్ణపక్షం, సప్తమి
మంగళవారం తేది 30-04-2024 నుండి
దశమి శుక్రవారం తేది 03-05-2024 వరకు



తేది 01-05-2024 బుధవారం
ఉ॥ 11.00 గంటలకు
శ్రీ సాయినాథునికి పంచామృత అభిషేకం

తేది 03-05-2024 శుక్రవారం
ఉ॥ 10.30 గంటలకు
శ్రీ యోగాంజనేయస్వామి వారికి పంచామృత అభిషేకం

తేది 03-05-2024 శుక్రవారం ఉ॥ 11.30 గంటలకు హనుమత్ ఉపాసకులు కీ॥శే॥ ఎం.ఎస్.రామారావు గారి మనుమడు
డా॥ పి.శ్రీనివాసస్వామి వారిచే 11 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణము ఏర్పాటు చేయడమైనది.

గమనిక : అన్నప్రసాద వితరణ 30-04-2024 నుండి 03-05-2024 వరకు, ప్రతి రోజు మధ్యాహ్నం 12.00 గంటల నుండి ప్రారంభం.

పై కార్యక్రమములకు భక్తులు బంధుమిత్ర సమేతంగా విచ్చేసి
శ్రీ యోగాంజనేయస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా వార్ల తీర్థప్రసాదములు స్వీకరించి,
స్వామివార్ల కృపాకటాక్షములకు పాత్రులు కావలసినదిగా కోరుతున్నాము.

శ్రీమతి కలికి శ్రీలత - శ్రీ కలికి కోదండరామిరెడ్డి
ధర్మకర్తలు

## సీఎం జగన్ సమక్షంలో..
# వైకాపాలోకి మనుక్రాంత్



నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి ఇటీవల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తూర్పుగోదావరి జిల్లాలో బస్సు యాత్ర చేపడుతున్న సీఎం జగన్‌ను, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తదితరులు కలసి, మనుక్రాంత్‌రెడ్డిని సీఎంకు పరిచయం చేయగా, ముఖ్యమంత్రి జగన్ ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు.

# తెలుగుదేశంలో చేరిన.. పలువురు సర్వేపల్లి నాయకులు

## చంద్రబాబు సమక్షంలో పార్టీలోకి వచ్చిన ఈదూరు, మునుకూరు

సర్వేపల్లిలో పలువురు సీనియర్ నాయకులు ఇటీవల చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ముత్తుకూరు మండలానికి చెందిన కీలక నాయకులు, గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆశ్రమ కమిటీ సభ్యుడు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మెన్ మునుకూరు రవికుమార్‌రెడ్డిలు మాజీమంత్రి, సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరడంతో ఆ నియోజకవర్గంలో టీడీపీ మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నారు. పొదలకూరు సభలో వీరు చంద్రబాబును కలసి పార్టీలో చేరడంతో వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా కృష్ణపట్నం మాజీ ఎంపీటీసీ కారంచేటి



ప్రసాద్‌శర్మ, ఎస్సీఎస్టీబీసీ మైనార్టీల యునైటెడ్ ఫోరం అధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర, పొదలకూరు మండలం విరువూరు సర్పంచ్ డేగా జగన్మోహన్, అయ్యగారిపాళెం సర్పంచ్ కండే వసంతమ్మ, నాయకులు కండే నరసయ్య, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కనకట్ల రఘురాం ముదిరాజ్, వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు సర్వేపల్లి విశ్వరూపాచారి, నాయకులు బుడంగుంట రామకృష్ణారెడ్డి, ఇనుకుర్తి వైకాపా నాయకుడు నోటి శ్రీనివాసులురెడ్డి, రావూరి శేషయ్యనాయుడు, బత్తల హరీందర్‌రెడ్డి, గోపిరెడ్డి మల్లికార్జున, వెంకటాచలం మండల వైకాపా యువనాయకుడు టి.చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నెం రాముగౌడ్ తదితరులంతా టీడీపీలో చేరడంతో ఆ పార్టీకి మరింత బలం చేకూరినట్లయింది.

## వైకాపా కార్పొరేటర్.. చేరిక

నెల్లూరు నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ ఈనెల 21న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, డెప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో ఆయన విజయవాడలో చంద్రబాబును కలసి, టీడీపీలో చేరిపోయారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ఆయనకు పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## తనిఖీలు ముమ్మరం చేయండి


### అధికారులకు కలెక్టర్ ఆదేశం



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులు, ఇతర ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. ఇటీవల నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వివిధ రకాల వస్తువుల పంపిణీపై దృష్టి పెట్టాలన్నారు. గూడ్స్ వెహికల్స్, కంటైనర్లను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈనెల 18న నామినేషన్లు ప్రారంభమైనప్పటి నుంచి ఖర్చులన్నీ అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# CONGRATULATIONS



SRI CITY

*Congratulates*

**SRI MUPPAVARAPU VENKAIAH NAIDU**

RECIPIENT OF PRESTIGIOUS AWARD

**PADMAVIBHUSHAN**

FROM GOVERNMENT OF INDIA.

SRI CITY

An Integrated Business City

లాయర్
ఏప్రిల్ 26, 2024

# మానవ తప్పిదాలతోనే..మండే ఎండలు!

'ఎండాకాలం'...ఇక ఆ పేరు మార్చాలి. 'మండేకాలం' అని పిలుచుకుంటే సరి, అన్నట్లుగా ఉంది నేటి పరిస్థితి. దేశవ్యాప్తంగా ఎండలు భగ్గుమంటున్నాయి. ప్రజలు మలమల మాడిపోతున్నారు. భానుడి భగభగలను తట్టుకోలేక అల్లాడి పోతున్నారు. గతంలోనూ వేసవికాలాలెన్నో వచ్చినా, ఇంత మండే ఎండ ఎప్పుడూ లేదు. ఇప్పుడు ఏప్రిల్ నెలలోనే ఈ వేడికి బతగ్గలమా అనిపిస్తుంటే, ఇక మే నెల వస్తే ఎలా ఉండ బోతుందోనని ఊహించుకుంటేనే భయం వేస్తోంది. 'రోహిణి కార్తెలో రోళ్లు పగిలిపోతాయి' అని పెద్దలు అంటుంటారు. ఇప్పుడు కొండలు కూడా బద్దలయ్యేట్లున్నాయి ఈ ఎండల దెబ్బకి. రెండు మూడేళ్ళుగా ఎండలు నరకం చూపిస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇప్పుడు అంతకు రెండింతలన్నట్లుగా చండప్రచండంగా సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. ప్రజలు ఉదయం 8 గంటలు దాటితే రోడ్లమీదికి రావడానికే భయపడుతున్నారు. వడగాలులు పెరిగి వృద్ధులు, చిన్నారులు పడే బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. సాధారణంగా ఉష్ణోగ్రతలు పెరగడానికి బోలెడు కారణాలున్నాయి. చెట్లు కొట్టేయడం, కాలుష్యం పెరగడం, అడవులను నరికేయడం వంటివి అందులో ముఖ్యమైనవి. మానవుడి స్వయంకృతాప రాధాలే ఈ దారుణ విపత్తులకు కారణమని వేరే చెప్పనక్కర లేదు. ప్రకృతిని, పర్యావరణాన్ని ఎవరిష్టమొచ్చినట్లు వారు ధ్వంసం చేస్తుండడంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతిని వాతవారణంలో అనూహ్య మార్పులు ఏర్పడుతున్నాయి. మానవాళికే కాక సకల జీవరాశికీ ఆవాసయోగ్యమైన ఈ భూమండలాన్ని మానవుడు తన స్వార్ధంతో చేజేతులారా నాశనం చేస్తున్నాడు. నిప్పులగోళంగా మారుస్తున్నాడు. ప్రపంచదేశాల్లో ఇంకా ఘోరం. భారీగా పెరిగిపోతున్న జనాభా కోసం సహజవనరులను, ఖనిజాలను విపరీతంగా తవ్వేస్తు న్నారు. ఎక్కడ చూసినా కాలుష్యం పెరిగిపోయి వాతావరణ మంతా విషపూరితం అయిపోతోంది. ఇలాంటి పరిస్థితి తప్పకుండా దాపురిస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉండే ప్రపంచ వాతావరణ పరిశోధన సంస్థ ఎప్పటినుంచో హెచ్చరిస్తూనే ఉంది. అయినా ఎవరు పట్టించుకుంటున్నారు కనుక. ప్లాస్టిక్ వినియోగం పెరిగి సముద్రజలాలు కూడా కలుషితమైపోతున్నాయి. దీంతో ఎండలు మరీ ముదిరిపోతున్నాయి. ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు గతంలో ఎప్పుడూ లేనంతగా అనూహ్యంగా పెరిగి, ఉష్ణోగ్రతలు కూడా భారీ స్థాయిలో ఉంటున్నాయి. ఇక ఎవరూ బాగుచేయలేనంతగా వాతావరణం కలుషితమైపోతోంది. కర్బన్ ఉద్గారాలు పెరిగి పోయి, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరిగి, పచ్చదనానికి చల్లదనానికి ఈ భూమ్మీద చోటే కరువైపోతోంది. ఈ దుస్థితినే 'ఎల్నినో' అనే పేరుతో శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడాన్ని 'ఎల్నినో' అంటారు. ఆ ఉష్ణోగ్రతలు ఇంకా పెరిగితే దానిని 'సూపర్ ఎల్నినో' అంటారు. ప్రస్తుతం మనదేశంలో, రాష్ట్రంలో కూడా ఎండలు విపరీతంగా ఉంటున్నాయంటే ఒక విధంగా అది 'ఎల్నినో' ప్రభావం కూడా ఒక కారణం అనుకో వచ్చు. ఈ బాధలు చాలవన్నట్లు, మండే ఎండలకు తోడుగా ఈసారి మరో భయంకరమైన పరిస్థితి ఏమిటంటే, ఇప్పుడు నమోదవుతున్న ఉష్ణోగ్రతల కంటే ఎండ వేడిమి ఎక్కువగా ఉంటోందని, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల ఎండ వేడి ఇంకా తీవ్రమై ఉక్కపోత పెరుగుతుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మండే ఎండలు దానిని రుజువు చేస్తున్నాయి. ఎండ వేడి ముందె న్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 42 నుంచి 45 డిగ్రీల దాకా వెళ్లిపోతోంది. రానున్న రోజుల్లో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత దాటిపోతుందని కూడా అంటున్నారు. అయితే, సముద్రంలో ఇటీవల ఏర్పడిన అల్పపీడన ద్రోణి వల్ల మరో రెండు మూడురోజుల్లో మన రాష్ట్రంలో వానలు కురవచ్చనే 'చల్లని కబురు' కూడా ఉంది. అయితే, ఆ వానలెప్పుడు వస్తాయో, ఏ స్థాయిలో కురుస్తాయో చూడాలి. ఏదేమైనా, ఇకనైనా ప్రభుత్వాలు మేల్కోవాలి. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి-పర్యావరణ కోసం, పచ్చదనం పరిరక్షణ కోసం భారీ పథకాలను యుద్ధప్రాతిపదికపై అమలుచేయాలి. ప్రజలు కూడా ఎక్కడికక్కడ చెట్లను విరివిగా నాటుకుని వాటిని కాపాడుకోవాలి. 'వృక్షో రక్షతి రక్షిత:' అన్నారు మన పెద్దలు. వృక్షాలను రక్షిస్తే, అవే మనల్ని రక్షిస్తాయి. ఎక్కడికక్కడ పచ్చదనాన్ని వెల్లువెత్తించాలి. చల్లటి నీడ, మంచి గాలులు, ప్రశాంతమైన ఆకుపచ్చని వాతావరణం ఒక్కటే మానవుని మనుగడకు శ్రీరామరక్ష. వాటిని కాపాడుకు నేందుకు అందరూ ప్రతినబూనాలి. ఇది తక్షణావసరం!

# టీడీపీకి అండగా శేషన్నా?

"సోమిరెడ్డికి అండగా శేషన్న"... మన 'లాయర్' గతవారం సంచికలో ఈ వార్త చదివి ఆశ్చర్యపోయాను. ఇది నిజమా ఈ శేషన్న ఆ శేషాన్నేనా...? అని అనుమానం వచ్చి మళ్ళీ చూశాను. నిజమే...! ఆ శేషన్నే..!! మీరు రాసినట్లుగా కరడుగట్టిన కాంగ్రెస్‌వాది సీ.వీ. శేషారెడ్డి. తన జీవితకాలం కాంగ్రెస్‌పార్టీకి విధేయుడిగానే కొనసాగారు. సిద్ధాంత పరంగా ఇదే సోమిరెడ్డితో అనేకసార్లు ఢీకొన్నారు. వాళ్లిద్దరూ పరస్పరం ఘాటైన విమర్శలు కూడా చేసుకున్నారు. జిల్లాలో ఎవరు ఎన్ని పార్టీలు మారినా సీ.వీ.శేషారెడ్డి మాత్రం కాంగ్రెస్‌ని విడిచిపెట్టలేదు. అటువంటి శేషారెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో అరాచక పాలన సాగుతోందని అధికారపార్టీ ఏంఎల్ఏపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడం ఆలోచించ దగిన పరిణామం. నిబద్ధతకు, నైతికతకి, నిజాయతీకి కట్టుబడిన పాతతరం రాజకీయవేత్త శేషారెడ్డి. ఆయన ప్రతీ రక్తపుబొట్టులో కాంగ్రెస్ రంగులే ఉంటాయి. శేషారెడ్డి తీసుకున్న నిర్ణయం, ఆయన చేసిన వ్యాఖ్యలు గమనిస్తే సర్వేపల్లి నియోజకవర్గంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్ధమవుతోంది!

– డి.సుగుణాకరరెడ్డి, హైదరాబాదు.

ఈ-మెయిల్
ప్రజావాణి
lawyerpatrika@gmail.com
WhatsApp +91 98663 14741

# ఆయన నిజంగా అపర దానకర్ణుడే!

వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి చేసిన, చేస్తున్న సేవల గురించి గత కొన్ని వారాలుగా 'లాయర్'లో వస్తున్న వ్యాసాలు చూస్తున్నాను. పాతికేళ్ళుగా నెల్లూరుజిల్లాలో ఆయన చేస్తున్న సేవలు అమోఘం, అద్భుతం. కేవలం దైవ కార్యక్రమాలకే పరిమితం కాకుండా 'మానవ సేవే మాధవ సేవ' అన్న సూత్రంతో కొన్ని వేలమంది ఆకలిని, దాహాన్ని, అవసరాలని తీరుస్తున్న ప్రభాకరరెడ్డి నిజంగా అపర దానకర్ణుడే. పేదవారికి ఉచితంగా విద్య, వైద్యం అందిస్తున్న ఆయన కనిపించే దైవమే!

– లక్ష్మీ భరద్వాజ్, హైదరాబాదు.

## చికెన్ వ్యర్థాల రవాణా

# ఆగడమే లేదు

చికెన్ వ్యర్థాలను మాంసాహారంలో కలపడం, చేపల గుంటల్లో ఆహారంగా వేయడం వగైరాల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వస్తుందని జిల్లా అధికారులు ఎంతగా హెచ్చరిస్తున్నా, వాటిని కొంత మంది ధనాశపరులు విచ్చలవిడిగా విని యోగిస్తూనే ఉన్నారు. గతంలో పలుసార్లు పోలీసులు, అధికారులు చికెన్ వ్యర్థాల వాహనాలను పట్టుకుని జరిమానాలు విధించినా ఎవరూ లెక్కచేయడం లేదు. మొన్నటికి మొన్న మర్రిపాడు మండలం నందవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో చికెన్ వ్యర్థాలతో వెళ్తున్న ఓ మినీ లారీని మరో లారీ ఢీకొనడతో చికెన్‌వ్యర్థా లన్నీ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయి ఆ ప్రాంతమంతా భరించలేని దుర్వాసన నిండిపోయింది. చికెన్ వ్యర్థాలు రవాణా అవుతున్నా, వాహనాల తనిఖీల్లో కూడా అవి చిక్కడం లేదంటే మధ్యలో ఏం జరుగు తోందో ప్రజలకు తెలియనిది కాదు. ఇకనైనా ఉన్నతాధికారులు పురుగులుపట్టి గబ్బుకొట్టే చికెన్ వ్యర్థాల రవాణాను అరి కట్టడానికి గట్టి చర్యలు తీసుకోకపోతే ప్రజా రోగ్యం సర్వనాశనం కాక తప్పదు.

మహ్మద్ సయ్యద్ బాషా, ఆత్మకూరు.

## సత్యపీఠం

నిజాలే మాట్లాడుకుందాం! 35

# నియంతృత్వ పోకడలతో నీరుగారుతున్న అభివృద్ధి!

నాయకులన్నవారు ప్రజలకి ఏది ప్రయోజనమో అది చేయాలి. కానీ, ఇప్పుడలా జరగడం లేదు, అంతా అరాచకమే. మేం ఇచ్చిందే తీసుకోవాలి.. మేం పెట్టిందే తినాలి అనే మూర్ఖపు రాజకీయాలు పెరిగిపోయాయి. 'మేం అధికారంలో ఉన్నాం కనుక, అంతా మా ఇష్టం... మేం ఏదనుకుంటే అదే చేస్తాం' అనే పెడసరపు ధోరణి నేటి నేతలకు నరనరాన జీర్ణించుకుపోతోంది. ఇలాంటి పోకడతో అనేక ప్రజోపయోగ పథకాలు బలైపోతున్నాయి. ప్రజలు ఆశపడ్డ మంచిపనులు ఆరంభశూరత్వంగా మిగిలిపోయి సగంలోనే ఆగిపోతున్నాయి, నాయకుల స్వార్థానికి బలైపోతున్నాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో అధికారం చేజిక్కించుకుని పాలన సాగిస్తున్న అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలదీ ఇదే తంతు. రాష్ట్రాలలోనే కాకుండా, కేంద్రంలో పరిపా లిస్తున్న అనేకమంది అగ్రనాయకులు సైతం ఇదే తరహాలో వ్యవహరిస్తున్నారు. ఈ మిడిమేళపు వ్యవహారాల వల్ల ఎంతమంది పేదలు, సామాన్యప్రజలు అవస్థలు పడుతున్నారన్న వాస్తవాన్ని కూడా వారు గ్రహించడం లేదు. 'ప్రభుత్వం మాది.. అంతా మా ఇష్టం' అంటూ..., 'కావాలనే' ప్రజల గోడు పట్టించుకోక పోవడం వారి మూర్ఖపు విధానాలకు పరాకాష్ట అని చెప్పక తప్పదు.

## ఒక ప్రాజెక్టు కట్టాలంటే బోలెడు కసరత్తు :

ఉదాహరణకు ఎక్కడైనా ఒకమంచి ప్రజోపయోగ ప్రాజెక్టు కట్టాలని అధికార పార్టీ భావిస్తే... అందుకు ఎంతోమంది ఉన్నతాధికారులతో సంప్ర దింపులు, సమీక్షలు జరపడం, నిపుణులను రప్పించడం, సమావేశాలు పెట్టడం, సర్వేలు చేయించడం, ప్రతిపాదనలు సిద్ధం చేయడం వంటి అనేక కసరత్తులు చేస్తారు. వీటన్నిటికీ లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చుచేసి పారేస్తారు. అది ప్రజల డబ్బు కాబట్టి.. దానికిక లెక్కా పక్కా ఉండదు. చివరికి ఆ ప్రాజెక్టు శంకుస్థాపన దాకా వచ్చేటప్పటికి ఎన్ని కోట్లు అయిపోయుంటాయో కూడా చెప్పలేం. ఎంతమంది అధికారులు ఆ ప్రాజెక్టు కోసం తలలు బాదుకుని, తమ సమయాన్ని, మేధస్సును వెచ్చిస్తారో ఊహించడం అసాధ్యం. ఇంతచేసీ ఆ ప్రాజెక్టు ప్రారంభం దాకా రావడమో, లేదా ప్రారంభమై కొంతకాలం నిర్మాణం జరిగేలోగా ఎన్నికలొచ్చి ప్రభుత్వం మారిందనుకోండి, ఇక ఆ ప్రాజెక్టు పనులు కొండెక్కినట్లే. పాత ప్రభుత్వానికి ఎక్కడ పేరొస్తుందోనన్న దురాలోచనతో కొత్త నాయకులు ఎక్కడి పనులు అక్కడే నిలిపేస్తారు. ఆ నిర్మాణానికి అప్పటిదాకా ఖర్చుపెట్టిన కోట్ల రూపాయల డబ్బు, ఉన్నతాధికారుల బృందాలకు, అధికార గణానికి సమావేశాల పేరుతో వెచ్చించిన లక్షలాది రూపాయల ప్రజాధనం, అంతమంది సమయం, వాళ్లకయ్యే వ్యయం.. ఇదంతా ఇక బూడిదలో పోసిన పన్నీరే.

ఇలా మన దేశంలో ప్రతి రాష్ట్రంలో, ప్రతి జిల్లాలో, ప్రతి ప్రాంతంలో ఏళ్ళ తరబడిగా ఇప్పటిదాకా ఎన్ని ప్రాజెక్టులు, ఎన్ని ప్రజోపయోగ పథకాలు 'కొత్త' ప్రభుత్వాల చేతిలో మట్టిగొట్టుకుపోయాయో లెక్కే లేదు. ఎన్ని కోట్ల కోట్లు అలా వృథా అయిపోతున్నాయో చెప్పలేం.

## అరాచక మనస్తత్వం వల్లనే.. అంతా వృథా :

నాయకులలకు ఉండకూడని తత్వం.. అరాచకతత్వం. అయితే, ఈ కాలంలో అదే ఒక పెద్ద సుగుణం అన్నట్లుగా వ్యవహరించడం ఘోరాతి ఘోరం. కొత్త ప్రభుత్వాలు రావడం, పాత ప్రభుత్వాల పథకాలన్నీ నాన్సెన్స్ అన్నట్లుగా కొట్టిపారేయడం, ప్రజలకు ఆ ప్రాజెక్టు యెంత ఉపయోగపడేదైనా సరే దాని పేరే ఇక కనపడకూడదన్న కసితో దాన్ని రూపుమాపడం..! మన దేశంలో ఇలాంటి ఘోర రాజకీయాలకు ఎప్పడు కనువిప్పు కలుగుతుందో ఆ దేవుడికే తెలియాలి! కోట్లాదిరూపాయల ప్రజాధనం వెచ్చించి చేపట్టిన ఆ ప్రాజెక్టులను మధ్యలోనే నిలిపేయడం అరాచకం కాక మరేమిటి?.. మంచి ఆలోచనలకి కూడా నిలువునా పాతరవేయడం ఎంత దుర్మార్గం? ఇలాంటి స్వార్థపూరిత, నీతిమాలిన రాజకీయాలకు బలైపోయి ఎన్ని నిర్మాణాలు అసంపూర్ణంగా మిగిలిపోయాయో, ఎన్ని లక్షల కోట్ల ప్రజాధనం ఎంతమంది అధికారులు, మేధావుల కష్టం మట్టిగొట్టుకుపోయిందో లెక్కలు తీస్తే జరిగిన ఘోరం, అనర్థం అర్థమవుతుంది. ఇకనైనా నేతల నియంతృత్వ పోకడ పోవాలి. అవసరమైతే ప్రజాధనాన్ని పరిరక్షిస్తూ ఆమేరకు చట్టాలను కూడా సవరించు కోవాలి. ఒక పథకం రూపొందించడానికి, అది ఆచరణకు రావడానికి మధ్య ఖర్చయ్యే కోట్లాది రూపాయల ప్రజాధనానికి, అధికారుల శ్రమకీ ప్రభుత్వాలు, ఆ ప్రభుత్వ పెద్దలు జవాబుదారీ కావాలి. అడిగేవారు ఎవరూ లేకపోయినంత మాత్రాన ఎవరు అధికారంలోకి వస్తే వారు మేమే రాజులం, చక్రవర్తులం అన్న తరహాలో వ్యవహరిస్తూ, అంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలని మట్టిలో కలిపేయడం సమంజసం కాదు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు ఎవరు చేసినా సమర్థనీయం కాదు.

ఇప్పటికైనా ప్రభుత్వాలు, నేతలు ఈ సంప్రదాయం మానుకోవాలి. తమకి ముందు పాలించిన ప్రభుత్వం చేపట్టిన పథకమైనా, నిర్మాణమైనా అది ప్రజలకు ఉపయోగపడుతుందనుకుంటే దానిని కొనసాగించాలి. తప్పులుంటే సరిదిద్ది, ఇంకా బాగా అమలుచేసి 'శెభాష్' అనిపించుకోవాలే తప్ప, వాటిని అటకెక్కించడం మంచిదికాదు. నాటి పాత ప్రభుత్వాలన్నీ ఒకప్పటి కొత్త ప్రభుత్వాలేనని గుర్తుంచుకోవాలి. తమ తరువాత వచ్చే ప్రభుత్వాలు, వాటి నేతలు కూడా "నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా" అన్నట్లుగా అదే సంస్కృతిని అవలింభిస్తే, ఇప్పుడున్న ప్రభుత్వాలు చేస్తున్న మంచి పథకాలు రేపొచ్చే కొత్తప్రభుత్వాల చేతిలో ఏమైపోతాయో ఒక్కసారి ఆలోచించుకోవాలి!

- రాజశ్రీ

• ప్రచారంలో వేగం పెంచిన విపిఆర్

# ఔను!..వారంతా ఒక్కటయ్యారు!

- కందుకూరులో ఫలించిన విపిఆర్ మంత్రాంగం
- ఇంటూరి సోదరులను కలిపిన విపిఆర్



నెల్లూరు పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన రాజకీయ చాతుర్యంతో, గత కొంత కాలంగా రాజకీయ విభేదాలతో దూరంగా ఉంటున్న కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును, టీడీపి నాయకులు ఇంటూరి రాజేష్‌ను ఏకతాటిపైకి తెచ్చారు. రానున్న ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సహకారంతో ముగ్గురూ సమన్వయంతో పనిచేసి కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించేందుకు కృషిచేసేలా స్ఫూర్తిని కలిగించారు. ఇన్నాళ్లు వర్గాలుగా ఉన్న ఆ నాయకులు తాజాగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంత్రాంగంతో అంతా కలసిపోయి, ఈ ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు నిర్ణయించుకోవడంపై కందుకూరు టిడిపి ముఖ్య నేతలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఒకే కుటుంబంగా ముందుకు సాగుదాం :

కందుకూరు అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ట్రబుల్ షూటర్ పాత్ర పోషించి సక్సెస్ అయ్యారు. కందుకూరు నియోజకవర్గంలో నాయకులైన ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం, ఇంటూరి రాజేష్ మూడు వర్గాలుగా ఉండేవారు. ఆ విడిపోయిన నాయకులను ఏకతాటిపై తేవడంలో వేమిరెడ్డి విజయం సాధించడం విశేషం. ఈ సందర్భంగా కందుకూరులోని ఇంటూరి నాగేశ్వరరావు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో విపిఆర్ మాట్లాడారు. ఆ మూడు కుటుంబాలు ఇకపై ఒకే కుటుంబంగా ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు. కందుకూరులో టీడీపి బలంగా ఉందని, ముగ్గురు నాయకులు మనస్పర్థలు వీడి ఒక్కటిగా కలిసి నడిచేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. మనందరికీ పెద్దలు చంద్రబాబునాయుడేనని, పరస్పర విభేదాలతో ఎవరికి వారుగా వుంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్న లక్ష్యాన్ని చేరుకోలేమని ఆయన వారికి హితవు పలికారు. దీంతో అందరూ మనస్పర్థలు వీడి కందుకూరు నుంచి అభ్యర్థిగా పోటీలో ఉన్న ఇంటూరు నాగేశ్వరరావు సారధ్యంలో అందరు సమిష్టిగా టీడీపీ గెలుపుకోసం పనిచేయాలని నిర్ణయించుకున్నారు. అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి అధికారంలోనికి రానుందని, అందువల్ల భవిష్యత్తులో నిధుల సమస్య ఉండదన్నారు. పెండింగ్ పనులు పూర్తిచేసుకొని రామాయపట్నం పోర్టు కార్యకలాపాలు ప్రారంభిస్తే కందుకూరు ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశముందని, ప్రతి ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న చంద్రబాబునాయుడు కల సాకారామైతే రాష్టంలో నిరుద్యోగ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని ఈ సందర్భంగా విపిఆర్ చెప్పారు. తాత్కాలిక విభేదాలు పక్కనపెట్టి అందరూ ఐకమత్యంతో పనిచేసి కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరు నాగేశ్వరరావును, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# సొంత ఊరులో... విపిఆర్‌కు బ్రహ్మరథం





నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆయన సొంత ఊరైన అల్లూరు మండలం ఇందుపూరు అక్కున చేర్చుకుంది. సోమవారం ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం విపిఆర్ పర్యటన తన స్వస్థలమైన ఇందుపూరులో జరగడంతో గ్రామస్తులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. వేమిరెడ్డి సోదరులు కోటారెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలలతో, బాణాసంచా వేడుకల మధ్య భారీగా చేరుకున్న నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు విపిఆర్‌కు నీరాజనాలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తన సొంత ఊరు ఇందుపూరు గ్రామానికి రావడం చాలా ఆనందంగా ఉందని, తాను ఎంత ఉన్నతస్థాయికి వెళ్లినా, ఈ ఊరి బిడ్డగా అది తనకు గర్వకారణమన్నారు. గ్రామప్రజలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచి ఎంపీ అయిన వెంటనే ఇందుపూరును దత్తత తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.




• 'నగరం'లో నారాయణ

# జగన్ ఇక ఇంటికే!..

# వచ్చేది బాబు పాలనే!

## నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ



జూన్ 4 తరువాత వైకాపా కనుమరుగువుతుందని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని మాజీమంత్రి, నెల్లూరు నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో ఇటీవల దాదాపు వందమంది వలంటీర్లు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన తన క్యాంప్ కార్యాలయంలో వారందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని వారికి నారాయణ భరోసా ఇచ్చారు. వైకాపా అరాచక పాలనకి ప్రజలందరూ విసుగెత్తిపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా...వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నామని, తామిద్దరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇద్దరం కలసి నెల్లూరుని నెం. 1 సిటీగా చేస్తామని హామీ ఇచ్చారు.

# పెండింగ్ పనులన్నీ పూర్తిచేయిస్తా!



నెల్లూరు నగరాభివృద్ధి కోసం తాను మంత్రిగా ఉన్న సమయంలో దాదాపు రూ. 5,260 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని, అనేక పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, తమను గెలిపిస్తే ఆ పనులన్నీ పూర్తిచేయించి నెల్లూరును అభివృద్ధిలో నెంబర్–1గా నిలుపుతానని మాజీమంత్రి, నెల్లూరు నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇటీవల నెల్లూరు నగరం 5వ డివిజన్ సత్యనారాయణపురంలో ప్రజలను కలసి మాట్లాడారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీరు, బారాషహీద్ దర్గా, షాదీమంజిల్, నెక్లెస్ రోడ్డు, అన్న క్యాంటీన్లు, పార్కులు ఇలా ఎన్నో ప్రజోపయోగకరమైన పనులు చేశానని నారాయణ ప్రజలకు వివరించారు. అదేవిధంగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన సొంత డబ్బులు కోట్లాదిరూపాయలు వెచ్చించి ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. తాను మాటలు చెప్పే వ్యక్తిని కాదని... చేతల మనిషినని అంటూ, రానున్న ఎన్నికల్లో తమను గెలిపిస్తే నెల్లూరును మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలు కుంటుపడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోకపోతే యువత భవిష్యత్ అంధకారమవుతుందని, పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అరాచక పాలన తప్ప మరేమి లేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో నారాయణ కుమార్తె సింధూర, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కూటమిని గెలిపించండి

## - నారాయణ సతీమణి రమాదేవి



రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు ఘనవిజయం సాధించి పెట్టాలని నారాయణ సతీమణి రమాదేవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఆమె నెల్లూరులోని 5 డివిజన్ వైకుంఠపురం తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజల కోసం రూపొందించిన 'సూపర్ సిక్స్' పథకాలను వారికి వివరించారు. తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, నెల్లూరు నగర శాసనసభ్యులుగా పోటీచేస్తున్న నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



# తిరుమలేశుని దర్శించుకున్న విపిఆర్ కుటుంబం

నెల్లూరు పార్లమెంటు ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి..కోవూరు ఎంఎల్ఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు, కుమారుడు అర్జున్‌రెడ్డి దంపతులు, కుమార్తె నీలిమారెడ్డి దంపతులు ఈనెల 19న విపిఆర్ జన్మదినం సందర్భంగా తిరుమలకు వెళ్ళి శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా వారు ఆ దేవదేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# విపిఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ



నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (విపిఆర్) జన్మదినం (ఏప్రిల్ 19) సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నెల్లూరులోని విపిఆర్ నివాసం క్రిక్కిరిసిపోయింది. అనేకమంది నాయకులు, అభిమానులు విపిఆర్‌కు ఆత్మీయ శుభాకాంక్షలు చెప్పారు. విపిఆర్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో చేసుకోవాలని, రానున్న ఎన్నికల్లో గెలిచి ప్రజలు జనరంజకమైన పాలన అందించాలని వారు కోరుకున్నారు. విపిఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పినవారిలో టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నెల్లూరు సీటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు ఉన్నారు. తొలుత విపిఆర్ యువసేన ఆధ్వర్యంలో విపిఆర్, ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి దంపతులు భారీకేకు కట్ చేశారు. కోవూరు నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు విపిఆర్ నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. తన దాతృత్వంతో వేలాదిమంది ప్రజలకు మేలు చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, ఈ ఎన్నికల్లో గెలిచి జిల్లాను అభివృద్ధి బాట పట్టించి, సస్యశ్యామలం చేయాలని అందరూ ఆకాంక్షించారు.

## టెన్త్‌లో సత్తాచాటిన..

# దేవిరెడ్డి శారద హైస్కూల్ విద్యార్థులు

ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అల్లూరు మండలం నార్త్‌మోపూరులోని స్వర్గీయ దేవిరెడ్డి శారద హైస్కూల్ విద్యార్థులు తమ సత్తాచాటారు. నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించి ఆ స్కూల్ విద్యార్థులు అందరి అభినందనలు అందుకుంటున్నారు. 55 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా మొత్తం అందరూ ఉత్తీర్ణులు కావడం విశేషం. అందులో, 600 మార్కులకు గాను పిడూరు కీర్తన 578 మార్కులు, బండ్ల అశ్విత్‌కుమార్ 578 మార్కులు సాధించి ఉత్తమోత్తమంగా రాణించారు. అదేవిధంగా, చల్లా చందన్‌ప్రియ 575 మార్కులు, బీద వాసుకిప్రియ 574, పినకాటి చార్మిక 573, కామంచి సంగీత 573 మార్కుల వంతున సాధించారు. మొత్తం 55 మంది విద్యార్థుల్లో 550 మార్కులకు పైగా సాధించినవారు 44 శాతానికి పైగానే ఉండగా, 500 మార్కులు సాధించినవారు 45 శాతం, 486 మార్కుల కంటే ఎక్కువ తెచ్చుకున్నవారు 10 శాతానికి పైగానే ఉన్నట్లు దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్ (డిఎస్ఆర్ ట్రస్ట్) యాజమాన్యం వారు తెలిపారు. ఉత్తమంగా రాణిస్తున్న తమ పాఠశాల విద్యార్థులను వారి తల్లితండ్రులను, ఉపాధ్యాయులను అందరినీ వారు అభినందించారు.

# ఇండియా కూటమి అభ్యర్థిగా.. మూలం రమేష్ నామినేషన్

రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూలం రమేష్ మంగళవారం నెల్లూరులో నామినేషన్ వేశారు. తొలుత స్థానిక ఏబీఎం కాంపౌండ్ నుండి కలెక్టరేట్ వరకు వేలాదిమంది కూటమి కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పోలు రాజు, సిపిఎం నాయకులు గఫూర్, నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కొప్పోలు రాజు మాట్లాడుతూ, పేద బడుగు బలహీనవర్గాలకు అండగా స్వాతంత్ర్యాన్ని తెచ్చిన కాంగ్రెస్‌పార్టీని అందరూ ఆదరించి గెలిపించాలని కోరారు. ప్రధాని మోడీకి జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు జోడు గుర్రాలని, తెలుగుదేశం పార్టీకి, వైకాపాకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను ఓడించాలన్నారు. ప్రజా కలెక్టర్‌గా అనేక మంది జీవితాలకు వెలుగుబాట చూపిన కొప్పోలు రాజును ఎంపీగా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కూటమి నాయకులు పిలుపునిచ్చారు.

# మన వెంకయ్యకి జేజేలు!...



నిత్యం ప్రజల మధ్యే నడయాడిన నాయకుడు
నిష్కల్మషమైన నిస్వార్థ ప్రజా సేవకుడు
వినూత్న సంక్షేమ పథకాల శోధకుడు
పల్లెప్రజల కోసం పరితపించిన ప్రగతి సాధకుడు
తెలుగుతనానికి వన్నెతెచ్చిన మాతృభాషా ప్రేమికుడు

స్నేహాభిలాషి, సేవాభిలాషి, మహామనీషి

**ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు**

భారతదేశ రెండవ అత్యున్నత పౌరపురస్కారం

**పద్మవిభూషణ్**

అందుకున్న అరుదైన వేళ

**హృదయపూర్వక శుభాకాంక్షలు.**



**చెన్నూరు వెంకటేశ్వరరెడ్డి**
నెల్లూరు.



## కోలాహలంగా ఆదాల నామినేషన్

వైసీపీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఈనెల 22న మూలపేట శివాలయంలో ఆ పరమశివుడుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం తమ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు, సన్నిహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి నెల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో తన నామినేషన్ దాఖలు చేశారు.

## టెన్త్‌లో.. కస్తూరిదేవి బాలికల ప్రతిభ

పదోతరగతి పరీక్షల్లో నెల్లూరులోని కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభతో రాణించారు. మొత్తం 51 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా, 40 మంది ఉత్తీర్ణులయ్యారని, వారిలో ప్రీతి 551 మార్కులు, సునీత 548, సంధ్య 512, జ్యోత్స్న 502 మార్కులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ తెలిపారు. ఉత్తీర్ణులైనవారిని, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు.

### నెల్లూరు కీర్తిప్రదాతల స్ఫూర్తిని
## ఘనంగా చాటిన కవిత్వం



నెల్లూరులోని సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈనెల 21న జరిగిన కవిసమ్మేళనంలో కవులు నెల్లూరు కీర్తిప్రదాతల స్ఫూర్తిని ఘనంగా చాటారు. స్థానిక టౌన్‌హాల్ ప్రాంగణంలోని భవనంలో ఈ కార్యక్రమాన్ని వేదిక అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి చిన్ని నారాయణరావు మాట్లాడుతూ, సమాజంలోని పెడ ధోరణులను నిరసిస్తూ సమాజ హితాన్ని కోరేదే కవిత్వమన్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ దోనిపూడి కేశవనారాయణమూర్తి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ బి.ప్రసన్నలక్ష్మి, డాక్టర్ మారం సుధాకర్, పెనాక సుజాతారెడ్డి, ఇప్పగుంట శివకుమార్‌రెడ్డి, న్యాయవాది ఎన్.రేఖారాణి తదితరులు పాల్గొన్నారు. సుమారు 50 మందికిపైగా కవులు కవిసమ్మేళనంలో పాల్గొని తమ కవితలను చదివి వినిపించారు. సమీక్షకులుగా కవి అవ్వారు శ్రీధరబాబు వ్యవహరించారు.

## తాగునీటి సమస్యలుంటే చెప్పండి

జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు తాగునీటికి సమస్య ఏర్పడితే తెలుసుకుని, వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు జిల్లాస్థాయిలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేశామని, ప్రజలు 9100121702 ఫోన్ నెంబరుకు సమస్య తెలియజేస్తే సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఈనెల 24న ఓ ప్రకటనలో తెలిపారు.

# నెల్లూరు కబుర్లు

## విజయసాయిరెడ్డి నామినేషన్



నెల్లూరు పార్లమెంటు స్థానానికి వైకాపా అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి ఈనెల 23న నెల్లూరులోని కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. తమ కుటుంబసభ్యులు, వైకాపా నాయకులతో కలసి ఆయన.. జిల్లా కలెక్టర్.. ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరినారాయణన్‌కు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, నెల్లూరు రుణం తీర్చుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌కు, ఆయన సతీమణి భారతమ్మకు తన కృతజ్ఞతలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బీద మస్తాన్‌రావు, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

### 586 మార్కులు సాధించిన..
## బీసీ హాస్టల్ విద్యార్థిని



నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని బీసీ బాలికల హాస్టల్ విద్యార్థిని షేక్ హలీమా సదియా పదో తరగతిలో 586 మార్కులు సాధించి జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో మొదటి స్థానంలో నిలిచింది. బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి వెంకటయ్య ఈనెల 22న నెల్లూరులోని తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు. జిల్లాలో 63 బీసీ సంక్షేమ వసతిగృహాలు ఉండగా, అందులో 54 వసతి గృహాల్లో పదో తరగతి విద్యార్థులు మొత్తం 631 మంది పరీక్షలకు హాజరయ్యారని, వారిలో 547 మంది విద్యార్థుల ఉత్తీర్ణతతో 84.86 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 17 వసతిగృహాలు వందశాతం ఫలితాలు సాధించాయన్నారు. ఆత్మకూరు బీసీ బాలికల వసతి గృహ విద్యార్థిని 586 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన హలీమా సదియాను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## సంతపేట ఆంజనేయస్వామి రథోత్సవం



నెల్లూరు సంతపేటలో కొలువైవున్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా, ఈనెల 23న స్వామివారి రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. రథాన్ని పూలమాలికలతో అలంకరించి, శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు చేసి రథంపై కొలువుంచి ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో ఊరేగింపు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవం ఉభయకర్తలుగా గుర్రం ఈశ్వర్ వ్యవహరించగా, ఆలయ ఛైర్మన్ చందోలు సతీష్‌కుమార్, ఇఓ దర్గయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



## నిరాడంబరంగా విపిఆర్ నామినేషన్

నెల్లూరు పార్లమెంటు స్థానానికి టీడీపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (విపిఆర్) ఈనెల 22వ తేదీ సోమవారం నాడు అత్యంత నిరాడంబరంగా తన నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తదితరులు వెంట రాగా ఆయన నెల్లూరులో రిటర్నింగ్ అధికారి.. జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌కు నామినేషన్ పత్రాలు అందచేశారు.

## మాగుంట విజయ మృతి బాధాకరం



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోని 'మాగుంట సుబ్బరామిరెడ్డి స్పాస్టిక్స్ సెంటర్' (ఎంఎస్ఆర్ స్పాస్టిక్ సెంటర్) భవన దాత మాగుంట సుబ్బరామిరెడ్డి-పార్వతమ్మల కుమారుడు మాగుంట విజయరెడ్డి అకాల మరణం బాధాకరమని రెడ్‌క్రాస్ ప్రతినిధులు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాగుంట కుటుంబం సేవలను స్మరించుకుంటూ వారు నెల్లూరులోని స్పాస్టిక్స్ సెంటర్లో సంతాప సభ నిర్వహించారు. 2000వ సంవత్సరంలో స్పాస్టిక్ సెంటర్‌కు భవన నిర్మాణం కావించి, మానసిక వికలాంగులు వివిధ ప్రత్యేక చికిత్సల ద్వారా, మానసిక వికాసం పొంది ఆరోగ్యంగా ఉండేందుకు మాగుంట సుబ్బరామిరెడ్డి కుటుంబం వారు ఎంతో సహకరించారని, నేటికీ వారు తమ సహాయ సహకారాలను అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మాగుంట విజయ లేని లోటు తీరనిదని అంటూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సంతాప సభలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు దాసరి రాజేంద్రప్రసాద్, పి. మస్తానయ్య, స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపాల్ పి. గురునాథరావు, కో-కన్వీనర్ ఎన్. బలరామయ్యనాయుడు, మోర్కు కన్వీనర్ ఏ. సాయిరాం, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

నెల్లూరులోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఈనెల 24న ఆకస్మికంగా తనిఖీ చేశారు. డికెడబ్ల్యు కాలేజి, రంగనాయకులపేటలోని పీఎంఆర్ హైస్కూలు, కోటమిట్ట, వెంకటేశ్వరపురం, రామమూర్తినగర్‌లోని మునిసిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## అభివృద్ధి ప్రదాత ఆదాలను గెలిపించండి

### ఆర్ఎస్ఆర్ విజ్ఞప్తి



అభివృద్ధి ప్రదాత ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గప్రజలు ఆదరించి గెలిపించాలని, ఆదాలతోనే రూరల్ నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామి అవుతుందని వైకాపా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, 20వ డివిజన్ వైకాపా ఇన్‌చార్జి రావు శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్) చెప్పారు. ఇటీవల ఆయన డివిజన్‌లోని వనంతోపు, దొరతోట, పెద్దబావిసెంటర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలసి ఆదాల ఇప్పటిదాకా చేసిన అభివృద్ధిని, వైకాపా ప్రభుత్వం ప్రజలకు చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఆదాలను ఎమ్మెల్యేగా, విజయసాయిరెడ్డిని నెల్లూరు ఎంపీగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైకాపా అభిమానులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.






## రెడ్‌క్రాస్ చలివేంద్రాలు



ఎండలు మండిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతల సహకారంతో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఈనెల 23న నెల్లూరులోని మూడు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటుచేశారు. రెడ్‌క్రాస్ కార్యాలయం సమీపంలోని జనరిక్ మెడికల్ షాప్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని, ముత్తుకూరు గేటు ఫ్లైఓవర్ వద్ద, కూరగాయల మార్కెట్ సమీపంలో మంచినీటి చలివేంద్రాలను ప్రారంభించారు. రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

- ప్రశాంత పాలన అందిస్తానంటున్న ప్రశాంతిరెడ్డి

# 'జొన్నవాడ కామాక్షమ్మలై కదం తొక్కండి.. ప్రసన్నను సాగనంపండి'

## కోవూరు నియోజకవర్గ మహిళలకు ప్రశాంతిరెడ్డి పిలుపు



ఓటమి భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని ప్రజలు చైతన్యవంతులై ఇంటికి సాగనంపాలని, మహిళలంతా జొన్నవాడ కామాక్షమ్మలై కదంతొక్కి, రానున్న ఎన్నికల్లో ప్రసన్నను ఓడించి గుణపాఠం చెప్పాలని కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. కోవూరు మండలం పడుగుపాడు స్టౌబీడీ కాలనీలో ఇటీవల ఆమె ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, ప్రసన్నపై తీవ్ర విమర్శలు చేశారు. కోవూరు నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతుంటే అక్రమంగా దోచుకున్న ప్రజాధనంతో ప్రసన్న హైదరాబాద్‌లోని తన ప్యాలస్‌పై స్విమ్మింగ్‌పూల్ కట్టుకున్నారని ఆమె ఆరోపించారు. కమిషన్లు లేకుండా ప్రసన్న ఏ పనీ చేయడని, చివరకి తన సొంత పార్టీకి చెందిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త ఒక వెంచర్ వేస్తే, అందుకు కూడా లక్షలాది రూపాయలను కమిషన్‌గా దండుకున్న అవినీతిపరుడని ఆమె ఆరోపించారు. అభివృద్ధికి అర్థం తెలియని ప్రసన్నకు తెలిసిందల్లా గ్రావెల్, ఇసుక దోచుకోవడమేనన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని తన సామంతరాజ్యంగా మార్చుకొని తన అక్రమాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టే ప్రసన్న రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని ఆమె కోవూరు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న పాపం పండిందని ఆమె హెచ్చరించారు. కోవూరు నియోజకవర్గ ప్రజలు తమనెంతో అభిమానంతో ఆదరిస్తున్నారని ప్రశాంతిరెడ్డి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో తాము గెలిస్తే, ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గొప్పలు చెప్పుకునే ప్రసన్నకు ఎమ్మెల్యే పదవి ద్వారా నియోజకవర్గాన్ని ఎంతగా అభివృద్ధి చేయవచ్చో చేసి చూపిస్తామన్నారు. కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ నుంచి పోటీచేస్తున్న తనను, నెల్లూరు ఎంపీగా పోటీలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కోవూరు నియోజకవర్గాన్ని తాము ప్రగతిపథంలో నడిపిస్తామని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 'కులమతాలు కాదు..మానవత్వమే మా మతం'



తమకు కులమతాల తేడాలు లేవని, మనుషులను ఆత్మీయంగా ఆదరించే మానవత్వమే తమ మతమని కోవూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు. ఇటీవల ఆమె కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలోని మసీదు సెంటర్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఎన్డీఏ కూటమి నుంచి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై వైసీపీ దుష్ప్రచారానికి పాల్పడుతోందని ఆమె అన్నారు. నెల్లూరు సిటీ సీటు ముస్లిం అభ్యర్థికి ఇవ్వడం వల్లే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీ మారారన్నది పచ్చి అబద్ధమన్నారు. వైసిపిలో ఎదురైన అవమానాలు భరించలేక విపిఆర్ పార్టీ మారాల్సి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. తమది కులమతాల కతీతంగా మనుషులను ఆదరించే తత్వమని ఆమె చెప్పారు.

## టీడీపీని ఆశీర్వదించండి..అభివృద్ధికి ఓటేయండి



ఈ ఎన్నికల్లో తమను గెలిపిస్తే కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని, ప్రశాంతమైన పాలనకు శ్రీకారం చుడతామని కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. టీడీపీ నాయకుడు పోలంరెడ్డి దినేష్‌రెడ్డితో కలసి ఆమె ఇటీవల విడవలూరు మండలం చౌకచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి స్తంభించి పోయి, గ్రామాలు సమస్యలకు నిలయాలుగా మారాయని, తిరిగి పల్లెలకు పూర్వ వైభవం రావాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తొలుత, ఆమెకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు.

## పదిలో ప్రతిభ చాటిన.. డా.కిషోర్స్ రత్నం విద్యార్థులు



పదోతరగతి పరీక్షల్లో నెల్లూరులోని డా.కిషోర్స్ రత్నం విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ విద్యాసంస్థల ప్రతిష్టను ఇనుమడింపజేశారు. ఈ విద్యాసంస్థలకు చెందిన నేహాసాయి జాదవ్ 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి 'ది బెస్ట్' అనిపించాడు. అదేవిధంగా టి.సాయి ప్రియాంక 592, బి.చందన 592, డి.రఘునాథ్ 591, పి.శ్రీరామ్ 590 మార్కులు సాధించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో 40 మంది 580 మార్కులకు పైగానే సాధించగా, 173 మంది 550 మార్కులకు పైగానే సాధించారని, 341 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగానే సాధించి తమ విద్యాసంస్థల పేరు నిలబెట్టారని యాజమాన్యం వారు తమ సంతోషం వ్యక్తం చేశారు. ఉత్తమశ్రేణి మార్కులు సాధించినవారందరినీ విద్యాసంస్థల డైరెక్టర్లు డా. కృష్ణకిషోర్, వాసంతి కిషోర్, రోషిణిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామమూర్తి నాయుడు, మేనేజర్లు రాజేష్, అజయ్ సింగ్, ఏఓ తుహీన, సునీల్, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



### ఎన్‌బికెఆర్‌లో..

## 'నెల్‌కాస్ట్' ప్రాంగణ ఎంపికలు

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల చెన్నైలోని 'నెల్‌కాస్ట్' కంపెనీ వారు ప్రాంగణ ఎంపికలు చేపట్టారు. ఆ కంపెనీ ప్రతినిధులు ఎన్నెస్ రెడ్డి, నవీన్‌ల ఆధ్వర్యంలో కళాశాలలో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు 60 మందికి ఆఫ్‌లైన్ పరీక్ష నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డా.వి.విజయకుమార్‌రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డా.విక్రమ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. 1982లో నెల్‌కాస్ట్ ప్రారంభమైందని, దేశంలో భారీ వాహనాలు, కార్లు, రైళ్ళకు అవసరమైన ముఖ్యమైన పరికరాలను తమ కంపెనీలో డిజైన్ చేసి, తమ ప్లాంట్‌లో వాటిని తయారుచేస్తారని ఆ కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు వివరించారు. ఈ పరీక్షల్లో ఎంపికైనవారికి త్వరలోనే వారి కంపెనీలో హెచ్ఆర్ రౌండ్ పరీక్ష జరుగుతుందని, అందులో కూడా ఎంపికైన వారికి రూ.3 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలిస్తారని కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి డా. ఎన్.కిషాంధర్ తెలిపారు.

### ఉత్తమ విద్యార్థులకు శ్రీసిటీ ఎం.డీ

## రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీసిటీ పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయి. మాదనపాళెం పాఠశాలలో 17మంది విద్యార్థులకు గాను అందరూ పాసై 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇరుగుళం పాఠశాలలో 68 మంది విద్యార్థులకు గాను 58 మంది పాసై 86.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించడంతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషిని అభినందించారు. వివిధ కార్యక్రమాల ద్వారా ఈ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి శ్రీసిటీ కృషి చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## సమాజాన్ని మేల్కొలిపేది పుస్తకాలే!



పుస్తకాలు చదవటంపై బాలలకు చిన్నతనం నుంచి అవగాహన పెంచాలని ప్రముఖ నవలా రచయిత్రి డాక్టర్ పెళ్ళకూరు జయప్రద అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా, నెరసం (నెల్లూరుజిల్లా రచయితల సంఘం) ఆధ్వర్యంలో ఈనెల 23న స్థానిక వనంతోపులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పేది పుస్తకాలేనన్నారు. విజ్ఞానదాయకమైన పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థులూ, యువత ఎన్నో మంచి విషయాలను అవగాహన చేసుకుని సమాజాభ్యున్నతికి పాటుపడే అవకాశం ఎంతైనా ఉంటుందని ఆమె అన్నారు. బాలలకు నీతిదాయకమైన పుస్తకాలు ఎన్నో ఉన్నాయని, తల్లిదండ్రులు వాటిని పిల్లలకు చేరువయ్యేలా చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నెరసం అధ్యక్షుడు జయప్రకాష్, సందడి అరుణ, భారతి, మాటేటి రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మా నాన్నకు విజయం చేకూర్చండి

## కిలివేటి సంజీవయ్య కుమార్తె సౌజన్య

తమ నాన్న కిలివేటి సంజీవయ్యను ఈ ఎన్నికల్లో గెలిపించాలని, సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా కృషిచేస్తున్న తమ నాన్నను గెలిపిస్తే, రానున్న రోజుల్లో ఈ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు ఆయన అహర్నిశలు పనిచేస్తారని సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య కుమార్తె కిలివేటి సౌజన్య చెప్పారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇటీవల సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని 4,5 వార్డుల్లో గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించి వైకాపా ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సూళ్లూరుపేట మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, వైకాపా పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పోలూరు పద్మ మిల్టన్, నాయకులు గండవరం సురేష్‌రెడ్డి, కౌన్సిలర్ శరత్‌గౌడ్, కన్నంబాకం మునుస్వామి, అరుణకుమారి, మురళి, కౌన్సిలర్ అమరావతి, విజయలక్ష్మి, భారతి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా గూడూరు డివిజన్

# బి-ఫారాలందుకున్న టీడీపీ అభ్యర్థులు



సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున బరిలో దిగనున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఈ నెల 21వ తేదీ గుంటూరు జిల్లా, ఉండవల్లిలోని తన నివాసంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బీ-ఫారాలు అందజేశారు. వీరిలో చంద్రగిరి, సత్యవేడు, సూళ్లూరుపేట, సర్వేపల్లి, శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి అభ్యర్థులు పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, నెలవల విజయశ్రీ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బొజ్జల సుధీర్‌రెడ్డి, పాశం సునీల్‌కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు ఉన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయుల

# ఆత్మీయ సదస్సులో మురళీధర్



ఈ నెల 20వ తేదీ గూడూరు రెండవ పట్టణంలోని కాస్మోపాలిటిన్ క్లబ్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పట్టణ ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయుల ఆత్మీయసదస్సులో వైకాపా గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరు చేస్తామని, రాష్ట్రం బాగుపడాలన్నా, మన బిడ్డల భవిష్యత్తు బాగుపడాలన్నా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని, ఎమ్మెల్యేగా తనని, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. మాజీ మండల అధ్యక్షులు మల్లు విజయకుమార్‌రెడ్డి, నాశిన నాగులు, స్కూల్స్ కరస్పాండెంట్స్ బి.శ్రీకాంత్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, నందిమండలం బాలకృష్ణంరాజు, చంద్రమోహన్, ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లి, తండ్రి చూపిన బాటలో నడుస్తా..

# వెంకటగిరిని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా!

## - నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



తమ తల్లితండ్రులు.. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి -మాజీమంత్రి రాజ్యలక్ష్మిల అడుగు జాడల్లో నడుస్తూ వెంకటగిరిని అభివృద్ధిలో అగ్రగామిని చేస్తానని, అదే నేదురుమల్లి కుటుంబ ధ్యేయమని వెంకటగిరి వైకాపా అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇటీవల వెంకటగిరి మున్సిపాలిటీలో 1, 2 వార్డుల్లో రోడ్ షోలు నిర్వహించి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. వెంకటగిరి నియోజకవర్గానికి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే వెంకటగిరి నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తానన్నారు. వెంకటగిరి నియోజకవర్గం నుండి గతంలో నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిని, తమ మాతృమూర్తి రాజ్యలక్ష్మమ్మను ఏ విధంగా ఆదరించి ఆశీర్వదించారో, వారి బిడ్డగా తనను కూడా ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఆయన వెంకటగిరి నియోజకవర్గ ప్రజలను కోరారు. తమ తల్లితండ్రులు ఈ నియోజకవర్గాన్నిఎంత అభివృద్ధి చేశారో ప్రజలందరికీ తెలుసునని, అయితే ఆ తర్వాత వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే రామకృష్ణ చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. ఆ తర్వాత వచ్చిన ఆనం రామానారాయణరెడ్డి వైకాపా తరఫున గెలిచి మంత్రి పదవి ఇవ్వలేదని వైకాపాను విమర్శించడం, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించడం చూసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయన్ను తొలగించి ఆ స్థానంలో తనను వెంకటగిరి సమన్వయకర్తగా నియమించారని ఆయన గుర్తుచేశారు. తాను ఏడాది కాలంలోనే వెంకటగిరి నియోజకవర్గానికి సాధ్యమైనన్ని అభివృద్ధి పనులు చేశానని చెప్పారు. గడప గడపకు తిరిగినప్పుడు ప్రజల సమస్యలు చూశాను-విన్నానని, వాటిలో అనేక సమస్యలను పరిష్కారం చేశానని తెలిపారు. నేదురుమల్లి కుటుంబం గురించి ప్రజలందరికీ బాగా తెలుసని, నమ్ముకున్న వారికి ఏవైనా ఆపద వచ్చిందంటే వారి కష్టాలు తీర్చడంలో తమ కుటుంబం ముందుంటుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే వెంకటగిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వెంకటగిరి రాజా సాయి కృష్ణ యాచేంద్ర, నాయకులు కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి, మస్తాన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా పాశం నామినేషన్



గూడూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి పాశం సునీల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమానికి తరలి రావడంతో పట్టణ పుర వీధులన్నీ జనసంద్రంగా మారిపోయాయి. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కిరణ్‌కుమార్‌కి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్‌కుమార్ నామినేషన్ పత్రాలను అందించారు. కాగా, గూడూరులో 22వ తేదీ ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి చిల్లకూరు వేమయ్య, తెలుగుదేశం నుండి పాశం జశ్వంత్‌కుమార్, గోను సంధ్యారాణి, పాశం సురేష్‌కుమార్, పాశం సునీల్‌కుమార్ 4 నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే స్వతంత్ర్య అభ్యర్థిగా కమతం కామాక్షి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి దుర్గాటి పోలమ్మలు నామినేషన్ వేశారు. దీంతో 22వ తేదీ 7 నామినేషన్‌లు దాఖలైనట్లు ఆర్డీవో కిరణ్‌కుమార్ తెలిపారు.



# అట్టహాసంగా మేరిగ నామినేషన్

గూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నామినేషన్ ఘట్టానికి జనం పోటెత్తారు. పురవీధులు జనసముద్రంగా మారాయి. రాజరాజేశ్వరి గుడి నుండి మొదలైన ర్యాలీ బజారువీధి, గాంధీబొమ్మ, బొద్దువౌక్, సంగం థియేటర్ కూడలి మీదుగా ఆసుపత్రి రోడ్డు, పాత బస్టాండు నుండి సబ్‌కలెక్టర్ కార్యాలయం సమీపం వరకు కొనసాగింది. ఈ భారీ ర్యాలీలో అభ్యర్థి మురళీధర్‌తో పాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, యల్లసిరి గోపాల్‌రెడ్డి, కోడూరు శ్రీనివాసులురెడ్డి, పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, యద్దల నరేంద్రరెడ్డి, మల్లు విజయకుమార్‌రెడ్డి, చేవూరు విజయమోహన్‌రెడ్డి, నాశిన నాగులు, రాజారెడ్డి, కోడూరు కల్పలత, కోడూరు మీరారెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, భారీ సంఖ్యలో వివిధ మండలాల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైకాపా నామినేషన్ ఘట్టం జరిగింది. ఆర్డీవోకు మేరిగ మురళి నామినేషన్‌ను అందజేశారు.

# డా. సి.ఆర్.రెడ్డి స్మారకంగా సేవా కార్యక్రమాలు

గూడూరులో ప్రజా డాక్టర్ సి.ఆర్.రెడ్డి మొదటి వర్థంతి సందర్భంగా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి కూలింగ్ వాటర్ ప్లాంటును తన తండ్రి జ్ఞాపకార్థం ఆయన పేరుమీద ఇచ్చినట్లు ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు, పట్టణ ప్రముఖ డాక్టర్ సి.రోహిణి తెలిపారు. ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. వాటర్ ప్లాంటును డాక్టర్ సి.ఆర్.రెడ్డి అల్లుడు డాక్టర్ సి.జనార్ధనరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సి.రోహిణి మాట్లాడుతూ తన తండ్రి పుట్టిన పెనుబల్లి గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, తన తండ్రి పేరుతో పలు సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో వాటిని మరింతగా కొనసాగించేందుకు కృషి చేస్తామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజా, వైద్యులు పాల్గొన్నారు.

# ఆత్మకూరును అభివృద్ధిలో అగ్రగామిని చేస్తా!

## - ఆనం రామనారాయణరెడ్డి



'రానున్న ఎన్నికల్లో నన్ను గెలిపించండి. అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తా.. ఆత్మకూరును అభివృద్ధిలో అగ్రగామిని చేస్తా'నని ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 23న ఆయన సంగం మండలంలోని వంగల్లు, జంగాలకండ్రిగ, మర్రిపాడు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలసి మాట్లాడుతూ, ఆత్మకూరు నియోజకవర్గంలో తాను గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధే కనిపిస్తోంది తప్ప, ఆ తర్వాత ఏ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలను మోసపుచ్చుతున్న వైకాపాను ఈ ఎన్నికల్లో ఓడించాలని, చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసం ఆరు సూత్రాల ప్రణాళిక అమలులోకి వస్తుందని, తద్వారా ప్రజలకు ఎన్నో ఉపయోగాలున్నాయని వివరించారు. అయిదేళ్ల వైకాపా పాలనలో అరాచకత్వం తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ప్రజలకు విన్నవించారు. ఈ సందర్భంగా వంగల్లు గ్రామ సర్పంచ్ రామయ్య వైకాపాను వీడి, రామనారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీ నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, గుండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సీఎం అయితేనే.. పేదలకు సంక్షేమం

## - ప్రజలకు వివరించిన విజయసాయిరెడ్డి



జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని, రానున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని నెల్లూరు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి కోరారు. ఇటీవల ఆయన నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డులో జిల్లా వైకాపా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు అసెంబ్లీ వైకాపా అభ్యర్థి ఎం.డి ఖలీల్ అహ్మద్ తదితరులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో మళ్ళీ వైకాపా ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాభివృద్ధికి కూడా కొరత లేకుండా ఉంటుందన్నారు. ప్రజలు బాగా ఆలోచించుకుని, రాష్ట్రానికి మేలుచేస్తున్న వైకాపాను గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైకాపా అమలుచేస్తున్న పలు పథకాలను ఆయన వివరించి, పార్టీ కరపత్రాలను అందజేశారు. ప్రజలకు మేలు చేస్తున్న వైకాపాను గెలిపించాలని, జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ వైకాపా అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను, అసెంబ్లీ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఖలీల్ అహ్మద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాలధర్మం

# మాగుంట విజయ్‌రెడ్డి



నెల్లూరుజిల్లా సేవ, రాజకీయ రంగాలలో సంచలనాల సారధిగా 1985 -95 మధ్య కాలంలో గుర్తింపు పొంది, హత్యకి గురైన స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి - మాగుంట పార్వతమ్మల కుమారుడు మాగుంట విజయ్‌రెడ్డి ఏప్రిల్ 22వ తేదీ సోమవారం తుదిశ్వాస విడిచారు. విజయ్ వయసు 55 సంవత్సరాలు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో ఉన్నారు.

మాగుంట వారి సినిమా హాళ్ల నిర్వహణ విజయ్‌రెడ్డి చూసుకునేవారు. మనిషి సౌమ్యుడు. తమ దగ్గర పనిచేసే ఉద్యోగులందరినీ విజయ్ బాగా చేరదీసేవాడు. తమ సిబ్బందికి ఏ ఇబ్బంది వచ్చినా తమ అమ్మానాన్నలలాగే తాను కూడా వారికి సాయం అందించేవాడు. వారందరు ఆయనని విజయ్‌బాబు అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. విజయ్‌కి భార్య మమత, కుమారుడు సుబ్బరామ్‌రెడ్డి ఉన్నారు. దివంగత మాగుంట సుబ్బరామరెడ్డి, ఆయన సతీమణి మాగుంట పార్వతమ్మలు ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు కాగా, సుబ్బరామరెడ్డి సోదరుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రస్తుతం ఒంగోలు ఎం.పీగా సేవలందిస్తున్నారు. ఇటు నెల్లూరు, అటు ప్రకాశం జిల్లాలకి చెందిన అనేకమంది రాజకీయ, పారిశ్రామిక, అధికార, అనధికార ప్రముఖులతో పాటు మాగుంట కుటుంబ అభిమానులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో విజయ్‌బాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

కుమారుడిని దూరం చేసి పార్వతమ్మకి పెద్ద కష్టమే మిగిల్చాడు భగవంతుడు. ఆమెకి, ఆమె కుటుంబ సభ్యులకి మనో స్థైర్యాన్ని ప్రసాదించాలని దైవాన్ని ప్రార్థిస్తూ... ప్రగాఢ సానుభూతి తెలుపుతోంది 'లాయర్'.

### • ఆదరించమంటున్న ఆదాల

# వివాదాలు, అరాచకాలకు నేను దూరం

## ప్రజల అభివృద్ధే నా లక్ష్యం - దేవరపాళెం ప్రచారంలో ఆదాల





తానెప్పుడూ, ఎక్కడ కూడా గొడవలు వివాదాలు అరాచకాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించలేదని, ప్రజల అభివృద్ధి మాత్రమే తన లక్ష్యమని, ప్రజలు గమనించి, బాగా ఆలోచించి రానున్న ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసేవారిని మాత్రమే ఎన్నుకోవాలని వైకాపా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈనెల 23న నెల్లూరు రూరల్ మండలం దేవరపాళెం గ్రామంలో భారీ ఎత్తున జరిగిన బైక్‌ర్యాలీలో ఆయన పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. దేవరపాళెంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ తన హయాంలోనే జరిగాయని ఆయన అంటూ, స్థానిక ప్రజలు ఆ అభివృద్ధిని గుర్తుంచుకొని రానున్న ఎన్నికల్లో వైకాపాను ఆదరించి గెలిపించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రశాంత వాతావరణం అందించే సుపరిపాలన ఉండాలని, అటువంటి పాలన అందించే తనను ప్రజలు సంపూర్ణ మద్దతుతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపాలెం వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి ఆనందరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేమిరెడ్డి కౌసల్యమ్మ, వేమిరెడ్డి అరవింద సుధా, పల్లంరెడ్డి శేషురెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్‌రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వేమిరెడ్డి హంసకుమార్‌రెడ్డి, వేమిరెడ్డి అశోక్‌రెడ్డి, హరిశివారెడ్డి, హరికృష్ణరెడ్డి, దయాకర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, ధీరజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దారి పొడవునా దేవరపాళెం గ్రామస్తులు పూలవర్షం కురిపిస్తూ ఆదాలపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# ఎంజీ మాల్ అధినేతతో.. ఆదాల భేటీ



నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఈనెల 24న ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంజీ మాల్ అధినేత గంగాధర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో వారు పలు అంశాలపై చర్చించుకున్నారు. ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి సహకారం అందించాలని ఆదాల కోరినట్లు సమాచారం. తమ నివాసానికి వచ్చిన ఆదాల ప్రభాకర్‌రెడ్డికి గంగాధర్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు

## - ఆదాల హిమబిందు



రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, దీంతో ప్రజలు సంక్షేమ పాలన అందిస్తున్న వైకాపాకు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో వైకాపాకు ఘనవిజయం చేకూరుస్తారని వైకాపా నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కుమార్తె హిమబిందు ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఆమె రూరల్ పరిధిలోని 19వ డివిజన్ ముత్యాలపాళెంలో వైకాపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, విజయసాయిరెడ్డిలకు మద్దతుగా పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మరో వందేళ్ళ ప్రజలు గర్వంగా చెప్పుకునేలా రూరల్ నియోజకవర్గాన్ని తమ తండ్రి ఆదాల ఎంతో అభివృద్ధి చేస్తారన్నారు. రూరల్ ప్రజలు తమ తండ్రిని ఎంతగానో ఆదరిస్తున్నారంటూ సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజల ఆదరణకు ఆజన్మాంతం రుణపడి ఉంటామన్నారు. నెల్లూరు జిల్లా చరిత్రలోనే తమ నాన్నగారు చేసిన అభివృద్ధి ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలుస్తుందని, ఆమేరకు తమ నాన్న తరఫున ఆయన బిడ్డగా తాను మాట ఇస్తున్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిలను మంచి మెజారిటీతో గెలిపించి నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటును అందించాలని హిమబిందు కోరారు.

# సేవ్ సర్వేపల్లంటూ...
# రణ రంగంలోకి దిగిన శేషన్న

**సోమిరెడ్డితోనే సంక్షేమం అంటున్న సీనియర్ నాయకుడు**



ఆటవిక, అరాచక, వికృత పాలన నుంచి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు విముక్తి కల్పించడమే తన లక్ష్యమంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నీవీ శేషారెడ్డి (శేషన్న) మాజీమంత్రి.. టీడీపీ సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డికి అండగా నిలిచి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జిల్లా ప్రజలం దరికీ సుపరిచితులైన శేషన్న తాను కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ, సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల కోసం ఏళ్ళతరబడిగా తానుంటున్న కాంగ్రెస్‌పార్టీని వదిలి, టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి అండగా నిలవడం విశేషం. వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు, ఆ పార్టీ నేతల అరాచకాలకు విసిగిపోయిన శేషన్న, సర్వేపల్లితో పాటు రాష్ట్రాన్ని కాపాడుకునే పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీతో



65 ఏళ్ల అనుబంధాన్ని తెంచుకున్నానని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలోనే సర్వేపల్లి నియోజకవర్గానికి మంచి రోజులు వస్తాయని తాను నమ్ముతున్నట్లు చెప్పారు. 'మన కోసం, మన ఊరి కోసం, మన బిడ్డల భవిష్యత్ కోసం, మన చుట్టూ ఉన్న ప్రకృతి సంపదను కాపాడుకోవడం కోసం ప్రతిఒక్కరూ సోమిరెడ్డిని సర్వేపల్లి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని' ఆయన ఇల్లిల్లూ తిరిగి ప్రజలను కోరు తుండడం నియోజకవర్గంలో సంచలనం కలిగిస్తోంది. ఇటీవల వెంకటాచలం మండలం పూడిపర్తిలో ఎన్నికల ప్రచారం సందర్భంగా శేషన్న ప్రజలను కలిసి వైకాపా విధానాలపై ధ్వజమెత్తారు.

## నామినేషన్

ఏప్రిల్ 24 బుధవారం ఉదయం అశేషంగా తరలివచ్చిన అభిమానుల ఆనందోత్సాహాల మధ్య వెంకటాచలంలో సర్వేపల్లి టీడీపీ అభ్యర్థిగా చంద్రమోహన్‌రెడ్డి నామినేషన్ వేశారు.

# గడప గడపకీ సంక్షేమం

**- మేకపాటి విక్రమ్‌రెడ్డి**



ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు గడప వద్దకే సంక్షేమ పథకాలు అందు తున్నాయని, పేదలకు విద్య, వైద్యం సంతృప్తిగా అందించడమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తోం దని, ప్రజలకు అన్ని విధాల మేలు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని ఆత్మకూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రజలను కోరారు. ఆయన అనంతసాగరం మండలం యాకర్లపాడు, ఎగువపల్లి, గుడిగుంట, చిలకలమర్రి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులతో కలసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు కోట్లాదిరూపాయల సంక్షేమపథకాలను అందించిన ఘనత ఒక్క జగన్ మోహన్‌రెడ్డిదేనని అన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజలకు సంబంధించి ఎన్నో సమస్యలను పరిష్కరించిందని, దశాబ్దాలుగా సమస్యలు ఎదుర్కొంటున్న చుక్కల భూముల రైతుల సమస్యలను వైకాపా ప్రభుత్వం పరిష్కరించడం చరిత్రాత్మకమని అన్నారు. ఒక్క గుడిగుంట పంచాయతీలోనే 245 మంది రైతులకు 502 ఎకరాల్లో ఆ సమస్య పరిష్కారం కావడంతో వారికి శాశ్వత ప్రాతిపదికన ఆస్తి లభించిందన్నారు. తాము మళ్ళీ ప్రజల ఆశీ స్సులతో అధికారంలోకి వస్తే ఈ ప్రాంతంలో అంగన్‌వాడీ భవనం, సిమెంటు రోడ్డు, నూతన లైబ్రరీ తదితరాలన్నింటిని పూర్తి చేస్తామన్నారు. తమకు సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడిచేందుకు, మళ్ళీ వైకాపాను గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని, మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా విజయ సాయిరెడ్డికి భారీ మెజారిటీతో విజయం చేకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# జానకిరామ.. రామాయణం (10)

**- ఊటుకూరు జానకి రామారావు**

గంగ భూమిమీదకు ఎలా అవతరించింది మహర్షీ! చాలా ఉత్సుకతతో ప్రశ్నించాడు రాముడు.

రామా, చెపుతాను విను అంటూ మొదలుపెట్టారు విశ్వామిత్ర మహర్షి!

హిమవంతుడికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె గంగ, రెండవ కుమార్తె ఉమ.

పెద్ద కూతురు గంగను ఆయన దేవతల కోరిక మీద వారికి ఇచ్చివేయగా ఆవిడ దేవలోకం వెళ్లిపోయింది!

రెండవకూతురు ఉమ, శంకరుని ఇల్లాలయింది.

పూర్వం అయోధ్యను సగరుడు అనే చక్రవర్తి పరిపాలించేవాడు! ఆతడు మీ ఇక్ష్వాకు వంశానికి చెందిన రాజు.

ఆయనకు ఇద్దరు భార్యలు. పెద్దభార్య పేరు కేశిని, రెండవ భార్య సుమతి!.

సంతానార్థియై సగరుడు భార్యలతో కూడి భృగుప్రస్రవణము అనే పర్వతం మీద ఘోరతపస్సు చేశాడు.

ఆయన తపస్సుకు మెచ్చి భృగుమహర్షి ప్రత్యక్షమై నీకు ఒక భార్యయందు వంశం నిలిపే ఒక కుమారుడు, ఇంకొక భార్యయందు మహాబలవంతులైన అరువది వేల మంది పుత్రులు కలుగుతారు అని దీవిస్తాడు.

అప్పుడు సగరుని పెద్దభార్య కేశిని తనకు ఒక్క కుమారుడు చాలు అనగా ఆవిడ యందు అసమంజుడు అనే మహాబలశాలియైన పుత్రుడు జన్మిస్తాడు.

చిన్నభార్య సుమతి యందు అరవైవేలమంది సగరులు జన్మిస్తారు.

అసమంజుడు పేరుకు తగ్గట్టుగా అసమంజసమైన, వికృతమైన చేష్టలకు పెట్టింది పేరు. అతను పసిపిల్లలను పట్టుకొని సరయూ నదిలో ముంచేవాడు. పిల్లలు మునకలేస్తూ ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉంటే పైశాచిక ఆనందం పొందేవాడు!

ఈ దుశ్చర్యలు భరించలేక ప్రజలు సగరుడి వద్ద మొరపెట్టుకొంటారు.

కొడుకు అనే పక్షపాతం కూడా లేకుండా అసమంజుడికి రాజ్య బహిష్కరణ శిక్ష విధిస్తాడు సగరుడు. అయితే అప్పటికే అసమంజుడికి అంశుమంతుడు అనే వీరాధివీరుడు, బుద్ధిమంతుడు అయిన పుత్రుడు ఉంటాడు!

ఆలుబిడ్డలను వదిలిపెట్టి కట్టుబట్టలతో దేశం నుండి వెళ్ళ గొట్టబడ్డాడు అసమంజుడు.

(శిక్షలు విధించడంలో ఇక్ష్వాకులు స్వ, పర భేదాలు పాటించరు! న్యాయం అందరికీ ఒకటే! సగరుడయినా, రాముడయినా అదే ధర్మం పాటించారు, అందుకే చిరకాలం భూమి మీద యశఃకాయులైనారు.

మన ఇప్పటి తరాలకు ఈ కథలు అందించే నైతిక బలం అపారం! ఇలాంటి కథలు విస్తృతంగా ప్రచారం చేద్దాం.)

ఇలా చాలాకాలం గడచిన తరువాత సగరుడికి అశ్వమేధయాగం చేయాలనే కోరిక పుట్టింది!.

యాగాశ్వాన్ని స్వేచ్ఛగా వదిలాడు. దానిని దుర్బుద్ధియై ఇంద్రుడు అపహరించి పాతాళలోకంలో కపిలముని ఆశ్రమంలో వదిలి వెళ్ళాడు.

యాగాశ్వాన్ని వెతుక్కుంటూ అరవై వేలమంది సగరులూ బయలు దేరారు. భూమి నాలుగు చెరగులా వెతికారు, అణువణువూ శోధించారు. ఎక్కడా వారికి అశ్వం జాడ కనపడలేదు.

ఇక లాభంలేదు అని భూమిని అన్నివైపుల నుండి బద్దలు కొట్టి పాతాళానికి పయనమయ్యారు. పాతాళలోకంలో ఒక చోట కపిల ముని ఆశ్రమంలో గడ్డిమేస్తూ కనపడ్డది అశ్వం.

కపిలముని అపహరించాడనే అపోహతో ఆయన మీద యుద్ధానికి వెళ్ళగా, ఆయన ఆగ్రహజ్వాలలో మాడి మసి అయి బూడిద కుప్పలుగా మారారు సగరులు.

పుత్రులు ఎంతకీ రాకపోయేసరికి చింత పట్టుకున్నది సగరుడికి.

మనుమడు అంశుమంతుని వారి జాడ కనుగొనమని పంపినాడు.

అంశుమంతుడు తన పినతండ్రులు వెళ్లిన దారిలో ప్రయాణంచేసి, వారు భస్మరాశిగా మారిన చోటికి వెళ్లగా అక్కడ ఆతనికి బూడిదకుప్పలు, ఒక చోట మేస్తూ అశ్వం కనిపించాయి.

తన పినతండ్రులకు జల తర్పణాలు ఇవ్వాలని చుట్టూ కలియ చూశాడు. ఎక్కడా చుక్క నీరు కూడా కనపడలేదు.

అప్పుడు అంశుమంతునకు ఆయన పినతండ్రుల మేనమామ గరుత్మంతుడు కనపడి, వీరికి మామూలు నీటితో తర్పణం విడువరాదు. పావన గంగోదకముతో ఇచ్చిన తర్పణం మాత్రమే వీరికి పుణ్యలోకాలు కలుగచేస్తుంది. ప్రస్తుతానికి నీవు ఈ గుర్రము తీసుకొని వెళ్ళి, యాగాన్ని పూర్తిచేయించు అని తెలిపాడు. అప్పుడు అంశుమంతుడు యాగాశ్వాన్ని తీసుకొని తన పట్టణం చేరుకొన్నాడు.

అంశుమంతుని ద్వారా సగరచక్రవర్తి ఈ వార్తను విన్నవాడై తీవ్రమైన వేదనతో దుఃఖిస్తూ గంగను భువికి తెచ్చే ఉపాయం కనపడక మిన్నకుండినాడు.

కొంతకాలానికి అంశుమంతుడు రాజైనాడు. ఆయనకు దిలీపుడు అనే కొడుకు కలిగాడు.

దిలీపుడు కూడా గంగను తెచ్చే మార్గం కనుగొనలేకపోయాడు.

ఆ దిలీప మహారాజుకు పరమ ధార్మికుడైన భగీరథుడు పుత్రుడుగా జన్మించాడు.



భగీరథుడు మనస్సులో తన పూర్వీకుల అధోగతి గురించి తీవ్రంగా మథనపడుతూ ఉండేవాడు.

ఒకరోజు ఆయన తన రాజ్యాన్ని మంత్రులకు అప్పగించి గోకర్ణ క్షేత్రానికి వెళ్ళిపోయాడు.

అక్కడ ఆయన తన చేతులు పైకెత్తి, నెలకొక్కసారి మాత్రమే భోజనం చేస్తూ వేలసంవత్సరాలు తపస్సు చేశాడు.

ఆయన తపస్సుకు మెచ్చి బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై గంగ, భూమికి వచ్చేటట్లుగా అనుమతించి, ఇక్ష్వాకు వంశానికి సంతానలోటు లేకుండా వరమిచ్చి అంతర్ధానమయ్యాడు.

ఇక్కడే ఒక చిక్కు వచ్చిపడ్డది భగీరథుడికి!

తీవ్రమైన వేగంతో గంగ భూమిమీదకు దూకినప్పుడు ఆమెను భరించే సమర్థత ఒక్క పరమశివుడికి మాత్రమే ఉంది.

వేరే దారిలేక మరల శివానుగ్రహంకోసం ఒక సంవత్సరకాలం కేవలం బొటనవేలును ఆసరాగా చేసుకొని నిలబడి ఘోరతపస్సు చేశాడు.

పరమశివుడు ప్రత్యక్షమై ఆయన్ని అనుగ్రహించాడు.

గంగను ఆకాశం నుండి దిగమని ప్రార్థించాడు భగీరథుడు!

అహంకారంతో శివుడు ఎట్లా తట్టుకుంటాడో చూద్దామని ఒక్క ఉదుటున అతివేగంగా భూపతనం చెందింది గంగ. మహాశివుడిని తోసుకుంటూ పాతాళానికి వెళ్ళాలని గంగ ఆలోచన.

శివుడు అది గ్రహించి తన జటాజూటంలో గంగను బంధీ చేశాడు.

అక్కడనుండి బయటపడే దారిలేక విలవిలలాడింది గంగ.

.. (సశేషం)



# అభ్యర్థులకు బి-ఫారాలు

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నెల్లూరు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులకు ఆదివారం భీ ఫారాలు అందజేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పలువురు అభ్యర్థులతో చంద్రబాబు భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో తెదేపా నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్, కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులకు చంద్రబాబు భీ-పారాలు అందజేశారు. టీడీపీ విజయం కోసం అభ్యర్థులంతా సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని కోరారు. టికెట్ దక్కని వారెవరూ అధైర్యపడవద్దని, నిరాశకు లోనుకాకుండా పార్టీ గెలుపు కోసం కృషిచేయాలని, పార్టీ అధికారంలోకి రాగానే వారికి సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

# ఉమ్మడి అభ్యర్థులకు విజయం చేకూర్చాలి



నెల్లూరు 47వ డివిజన్‌లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ ఆధ్వర్యంలో ఇటీవల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిలుగా నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, నెల్లూరు నగర బీజేపీ కన్వీనర్ మిడతల రమేష్, బీజేపీ మండలాధ్యక్షుడు జగదీష్ పాల్గొని, రానున్న ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం, ముఖ్య అతిథులును బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్రం విడిపోయిన తరువాత, మన రాష్ట్రానికి రాజధాని ఉండాలని అమరావతిని రాజధానిగా చేయడం కోసం చంద్రబాబు, నారాయణలు ఎంతో కష్టపడ్డారన్నారు. ప్రభుత్వం మారకుండా ఉంటే, నేడు అమరావతి రాజధాని భారతదేశంలోనే నెం.1 స్థానంలో ఉండేదని సింధూర అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసుకోవాలన్నారు.

• కాక పుట్టిస్తున్న 'కాకర్ల'

# ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరేస్తా!



ఈ ఎన్నికల్లో తనను ప్రజలు ఆదరించి గెలిపిస్తారని, ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండాను ఎగరేస్తానని, ఉదయగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ధీమా వ్యక్తం చేశారు. తనపై పెరుగుతున్న జనాదరణను చూస్తుంటే కనీసం 50వేలకు పైగానే మెజార్టీతో విజయం సాధిస్తాననే నమ్మకం కలుగుతోందన్నారు. ఈనెల 22న ఆయన ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం ఆయన అభిమానులతో మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. తాను గెలిస్తే, ఉదయగిరి దిశ దశ మార్చడంతో పాటు ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా చేస్తానని కాకార్ల హామీ ఇచ్చారు. ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఆర్థిక స్వాతంత్రం తీసుకొస్తానన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన ధ్యేయమన్నారు. సాగునీరు అందించి బీడు భూములను బంజరు భూములుగా చేస్తానని, ఇంటింటికి మంచినీటి కొళాయిని ఏర్పాటు చేసి ఫ్లోరైడ్ సమస్యను పూర్తిగా రూపుమాపుతానని తెలిపారు. ఉదయగిరిని సిరుల గిరిగా చేసేందుకు తన వద్ద ప్రణాళిక ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ఎన్నికల్లో ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని, అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు విజయం చేకూర్చాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా, తాను ఎమ్మెల్యేగా గెలిస్తేనే ఉదయగిరి అభివృద్ధికి సంబంధించి అనుకున్న పనులన్నీ సాధ్యమవుతాయన్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక తన నామినేషన్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చిన ఆత్మీయులకు, తెలుగుదేశం- జనసేన-బీజెపి నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మెన్ చంచల్‌బాబుయాదవ్, నియోజకవర్గ పరిశీలకులు వేనాటి సతీష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి శాంతకుమారి, బిజెపి ఇన్చార్జి కదిరి రంగారావు, జనసేన నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, కాకర్ల సునీల్, వెంకట్, ప్రవీణ, కాకర్ల సురేఖ, పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామలక్ష్మణులు..టీడీపీలోకి!..



ఉదయగిరి పట్టణానికి చెందిన సమాజసేవకులు మట్ల రామలక్ష్మణులు తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల టీడీపీలో చేరిపోవడం ఉదయగిరి నియోజకవర్గంలో సంచలనం కలిగించింది. నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో వారు టీడీపీలో చేరిపోయారు. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీసీ వర్గానికి చెందిన రామలక్ష్మణులు టీడీపీలో చేరడం పార్టీవర్గాల్లో సంతోషం కలిగించింది. తమ సొంతనిధులతో పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రజలకు వారు మంచినీటిని సరఫరా చేస్తూ సమాజసేవకులుగా మంచి పేరు తెచ్చుకున్నారు. మట్ల రామయ్య కోడలు ఉదయగిరి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు కూడా. వీరి ఆధ్వర్యంలో అనేకమంది ప్రజలు, అభిమానులు పార్టీ కార్యాలయానికి వచ్చి సుమారు వెయ్యిమందితో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు.




# రామ్‌పై కుదిరిన గురి.. జనసంద్రమైన వెంకటగిరి






వెంకటగిరి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా గురువారం మధ్యాహ్నం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ వేశారు. నేదురుమల్లి కుటుంబ అభిమానులు, వెంకటగిరి వైకాపా నాయకులు, కార్యకర్తలు, వేలాదిమంది ప్రజలు తరలివచ్చి రామ్‌కుమార్‌రెడ్డికి నీరాజనాలు పలికారు. వెంకటగిరి రహదారులన్నీ జనసముద్రంతో నిండిపోయాయి. రామ్ తమ తండ్రి స్వర్గీయ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి విగ్రహం వద్దకు వెళ్లి నివాళులర్పించి, అక్కడ నుండి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.

# ఆ జనమే.. జగన్ నమ్మకమా?

(మొదటి పేజీ తరువాయి)

తాము ఖచ్చితంగా మళ్ళీ అధికారంలోకి వచ్చి తీరుతామని ధీమాగా ఉన్న జగన్ నమ్మకం ఏమిటి? ఇదీ ఇప్పుడు రాజకీయ వర్గాలలో నడుస్తున్న చర్చ. గత నాలుగు దశాబ్దాల కాలంగా జరిగిన అనేక ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ వాతావరణం నెలకొని ఉందంటున్నారు విశ్లేషకులు.

## చరిత్రని ఒక్కసారి తిరగేస్తే!

నాలుగు దశాబ్దాల క్రితం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించే వరకు తిరుగులేని పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ విజయపరంపరకి ఆనాటి నుండి బ్రేకులు పడిన సంగతి తెలిసిందే. ఆంధ్ర రాజకీయాలు 1982కి ముందు, ఆ తరువాత అన్నట్లుగా మారిపోయాయి. అప్పటినుండి కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలు మాత్రమే తలపడుతూ వచ్చాయి. ఒక జాతీయ పార్టీ మరో ప్రాంతీయ పార్టీలకి మధ్యనే యుద్ధం జరుగుతూ వచ్చింది. మధ్యలో మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినా ఆనతి కాలంలోనే ఆయన కూడా పార్టీని కాంగ్రెస్ అనే మహా సముద్రంలో కలిపేశారు.

దివంగత మహానేత డాక్టర్ రాజశేఖరరెడ్డి 2004, 2009 ఎన్నికలలో అధికారంలోకి రావడం, ఆ తరువాత అకస్మాత్తుగా ఆయన అసువులుబాయడంతో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో రెండవ శక్తివంతమైన ప్రాంతీయపార్టీగా రాజశేఖరరెడ్డి వారసుడు జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అవతరించింది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రాభవానికి అడ్డుకట్ట వేయడానికి పథకం రచించిన అప్పటి అధికారపార్టీ కాంగ్రెస్ జగన్‌ని జైలుకి పంపించింది. రాష్ట్రాన్ని విభజించింది. ఫలితంగా ఆంధ్రాలో ఆ పార్టీ ఉనికే కోల్పోయింది. కొత్తగా ఏర్పడ్డ అనాధాంధ్రలో 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చింది. కొత్త రాష్ట్రానికి పెద్ద దిక్కుగా వచ్చిన పాత కాపుగా చంద్రబాబు రాష్ట్రాన్ని అగ్రస్థాయికి తీసుకు వెళతారనుకున్న ఆంధ్రుల ఆశలు అడియాసలయ్యాయి. ఓటుకి నోటు కేసులో చిక్కుకుని పదేళ్లు ఉమ్మడిరాజధానిగా వున్న హైదరాబాదుని వదిలి అమరావతికి పారిపోయి వచ్చిన చంద్రబాబు కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాన్ని ప్రగతి దిశగా పరుగులు పెట్టించే ప్రయత్నంలో వేసిన తప్పటడుగులు, తప్పుటడుగులుగా మారాయి, బాబుపై జనానికి నమ్మకం పోయింది. ఫలితంగా 2019లో టీడీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయింది. అనూహ్యంగా జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైసీపీ 151 సీట్లతో అధికారంలోకి వచ్చింది.

## 'ఒక్క అవకాశం' అని జగన్ అంటే

'మా భవిష్యత్తు నువ్వే జగన్' అని జనం అన్నారు!

గత ఎన్నికలలో "ఒక్క అవకాశం ఇవ్వండి" అంటూ జగన్ జనంలో తిరిగారు. నన్ను నమ్మండి అంటూ ఓటడిగారు. అప్పటికే చంద్రబాబు అయన తనయుడు చినబాబు వైఖరితో విసిగిపోయిన జనం జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించారు. జగన్‌కు కూడా ఊహించని స్థాయిలో 151 సీట్లిచ్చి గెలిపించారు. అనాథగా మిగిలిపోయిన ఆంధ్రాకి మంచి రోజులు రావాలంటే మంచి నాయకుడు కావాలి అన్న ఆలోచనతో "నువ్వే మా భవిష్యత్తు జగన్" అని సంకేతాలిచ్చే విధంగా జగన్‌కి పట్టం కట్టారు. 'కులం చూడం, మతం చూడం, వర్గం చూడం, పార్టీ చూడం' అని జగన్ చెప్పిన మాటలు విని సంతోషపడిపోయారు. మనకి మంచి రోజులు రాబోతున్నాయని సంబరపడిపోయారు. లక్షల సంఖ్యలో ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిపోయారు. "అవినీతి రహిత పాలన అందిస్తాం. ప్రతీ ఇంటికి మేలు జరిగేలా పాలన సాగిస్తాం. దోపిడీలని దుర్మార్గాలని ఉక్కు పాదంతో తొక్కేస్తాం. మద్యపానాన్ని విడతల వారీగా నిషేధిస్తాం" లాంటి మాటలు విని పొంగిపోయారు. జగన్‌లో రాజశేఖరరెడ్డిని చూసుకుని మురిసిపోయారు.





## కళ్ళు మూసి తెరిచేలోగా ఐదేళ్లు గడిచిపోయాయి!

మే 29, 2019న జగన్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. సరిగ్గా నెలరోజులలోపే చంద్రబాబు హయాంలో కట్టిన ప్రజావేదికని కూలగొట్టారు. సరేలే ఏదో తప్పు జరిగుంటుందని సరిపెట్టుకున్నారు. ఒక్కొక్కటిగా బాబు పాలనలో తీసుకున్న నిర్ణయాలపై దర్యాప్తు మొదలుపెడుతూ వచ్చారు. ప్రభుత్వం మారినప్పుడు ఇది మామూలేగా అని సర్ది చెప్పుకున్నారు. అంతలో కరోనా వచ్చింది. ఒక ఏడాది పాటు వ్యవస్థలన్నిటినీ అవస్థల పాలు చేసింది. సచివాలయం నుండి పరిపాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని క్యాంపు కార్యాలయానికి అలవాటు చేసింది. కరోనా కష్టాలు తీరిపోయినా ముఖ్యమంత్రి మాత్రం సచివాలయం ముఖం చూడలేదు. క్యాంపు కార్యాలయం నుండే నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించారు. ప్రైవేటు వ్యక్తులనుండి మద్యం వ్యాపారాన్ని లాగేసి ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చారు. ఇసుక, మైనింగ్ వంటి వ్యాపారాలలో ప్రైవేటు వ్యక్తుల అజమాయిషీకి చెక్‌పెట్టి వాటిని ప్రభుత్వ స్వాధీనంలో తన మనుషుల అధీనంలోకి తెచ్చారు. ఇసుక రేట్లను అమాంతం పెంచేసి నిర్మాణ రంగంలో కుదుపుని తెచ్చారు. మద్యంలో వందల రకాల కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చారు. మద్యం ధరలకి రెక్కలు తగిలించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ హక్కుల కోసం ఉద్యమం అంటే ఉక్కుపాదంతో తొక్కేస్తామన్న సంకేతాలు పంపారు. గత ప్రభుత్వంలో పని చేసిన కాంట్రాక్టర్ల బిల్లులను చెత్తబుట్టలో వేశారు. పెట్రోలు, డీజల్ ధరలు దేశంలోనే అత్యధికంగా ఉండేలా ఘనత సాధించారు. ఇంటి పన్నులని, కరెంటు బిల్లులని అమాంతం పెంచేశారు. తన స్వంత సామాజికవర్గం రెడ్లని పూర్తిగా పక్కన పెట్టేశారు. అటు అవతల పార్టీకి మద్దతు తెలుపలేక, ఇటు తమని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన అధికార పార్టీకి మళ్ళీ అండగా నిలువలేక జగన్ సొంత సామాజికవర్గం అయోమయంలో పడిపోయేలా వారిని గాలికి వదిలేశారు. తన చుట్టూ వున్న ఆ నలుగురికి తప్ప మరొకరికి దర్శనం లేకుండా తెర వేసుకున్నారు. మంత్రులకి, సొంత పార్టీ పార్లమెంటు సభ్యులకి, శాసనసభ్యులకి కూడా అపాయింట్‌మెంటు ఇవ్వడంలేదన్న అపఖ్యాతిని మూటకట్టుకున్నారు. జగన్ కోసం తపించి శ్రమించిన వారినెవరినీ దగ్గరకి కూడా రానీయడం లేదన్న చెడ్డ పేరు తెచ్చుకున్నారు. అన్నింటినీ మించి సంక్షేమ పథకాల పేరుతో 2 లక్షలా 70వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రజల ఖాతాలలోకి వేసేశారు. 2024లో రానున్న ఎన్నికల కోసం 2019నుండే ఓట్లని కొనడం ప్రారంభించారు. ఇందుకోసం 130సార్లు బటన్ నొక్కారు. దానిని ప్రచారం చేసుకోవడం కోసం వందల కోట్లను ఖర్చుచేశారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ వారికి అత్యధిక ప్రాధాన్యత కల్పించారు. మీ అందరికీ నేను మేలు చేశానని అనిపిస్తేనే నాకు మళ్ళీ ఓటెయ్యండి అని ఇప్పుడు జగన్ అడుగుతున్నారు. అంటే పథకాల ద్వారా లబ్ది పొందినవారు మాత్రమే తనకి ఓటేస్తే తాను మళ్ళీ గెలుస్తానని జగన్ నమ్ము తున్నారు. "మా నమ్మకం నువ్వే జగన్" అన్న నినాదంతో "నా నమ్మకం మీరే" అన్న ధీమాతో ఆయన ఆ జనాన్ని మాత్రమే అభ్యర్థిస్తున్నారు. జగన్ బటన్ నొక్కడం ద్వారా డబ్బులు తీసుకున్నవారిని మాత్రమే తమని గెలిపించమని వైసీపీ నాయకులు వేడుకుంటున్నారు. వారి వ్యూహం ఫలిస్తుందా..? కేవలం పథకాల ఫలాలు అందుకున్నవారు మాత్రమే ఓటువేస్తే జగన్ మళ్ళీ అధికార పీఠమెక్కగలరా?? 'సిద్ధం', 'మేమంతా సిద్ధం' సభలకి తరలివస్తున్న వేలాదిమంది జనం ఓటేస్తారా? పథకాలందుకున్న వారితో పాటు ఈ సభలకు వచ్చే జనాన్నే జగన్ నమ్ముకున్నారా? ఇదీ రాజకీయ విశ్లేషకులు, వివిధ పార్టీల రాజకీయశ్రేణుల సందేహం.

## ప్రధాన పార్టీలు రెండే!

ఇప్పుడు ఆంధ్రాలో మిగిలిన ప్రధాన పార్టీలు రెండే. ఒకటి వైసీపీ రెండు టీడీపీ. టీడీపీతో మరో పిల్ల పార్టీ జనసేన జత కట్టింది. వీరిద్దరితో జాతీయ పార్టీ బీజేపీ చేయి కలిపింది. ఒక్కరు ఇద్దరై, ఆ ఇద్దరు ముగ్గురై ఒక్కడిపైన పోరాడుతున్నారు. మరో 18 రోజుల్లో జరగబోయే ఎన్నికలను స్థానికంగా వున్న టీడీపీ, జనసేన పార్టీల భవిష్యత్తుకే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు కూడా సూచికలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. జూన్ 4న పార్టీలని వరించబోయే గెలుపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కొత్త మలుపుకి నాంది పలుకబోతోందంటున్నారు మేధావులు!

# కల్యాణ వైభవం...!




నెల్లూరుజిల్లాలో వివిధ హోదాలలో పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అమరావతిలో ఇంటిలిజెన్స్ విభాగంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న వాకా శ్రీరాంబాబు - శ్రీమతి వెంకటేశ్వరమ్మల కుమారుడు **పవన్ - రశ్మి**ల కళ్యాణం ఏప్రిల్ 24వ తేదీ నెల్లూరులో జరిగింది.
కొత్త జంటకి 'లాయర్' శుభాశీస్సులు.

# ఎంబీఏ, ఎంసీఏ ఫలితాల్లో.. కృష్ణచైతన్య హవా



విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యు) ఇటీవల విడుదల చేసిన ఎంబీఏ, ఎంసీఏ, పీజీ సెకండ్ సెమిస్టర్ ఫలితాలలో నెల్లూరులోని 'కృష్ణచైతన్య' కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడంతో ఆ కళాశాల డైరెక్టర్లు డా.ఆర్‌వి కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రానా ప్రమోద్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎంసీఏలో వెంకట కామాక్షి వైష్ణవి 85.5 శాతం మార్కులు సాధించగా, ఎంబీఏలో బి.జ్ఞానేశ్వరి, షేక్. అలీషా 75శాతం మార్కులతో మొదటి స్థానం సాధించారని, అదేవిధంగా ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో కె. హర్షంక 82.5 శాతం మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచిందని వారు పేర్కొన్నారు. పీజీ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమంటూ ఉత్తమ శ్రేణిలో రాణించిన విద్యార్థులను వారు అభినందించారు. పీజీ కళాశాల డీన్స్ మల్లికార్జునయ్య, జ్యోతి, ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా వసంత నవరాత్రోత్సవం



తోటపల్లి గూడూరు మండలం ఈదూరు గ్రామంలో కొలువైవున్న శ్రీ కోదండరామస్వామి శ్రీ అభయాంజనేయ స్వామివారి దేవస్థానంలో ఇటీవల కన్నులపండువగా వసంత నవరాత్రోత్సవం జరిగింది. నవమి నాడు సీతారామ కళ్యాణం మరింత వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం కమిటీ ఛైర్మెన్ రావి మోహన్‌చౌదరి పర్యవేక్షించారు.

# చంద్రబాబు వస్తే.. సంక్షేమం రద్దు

- **నల్లపరెడ్డి ప్రసన్న విమర్శ**



ప్రజలకు పారదర్శకంగా సేవలందిస్తున్న వలంటీర్ల సేవలను చంద్రబాబు అడ్డుకున్నారని, పింఛన్ల కోసం మండే ఎండలో నిలబడి వయోవృద్ధులు ఎంతో బాధపడ్డారని, పలువురు చనిపోయారని కోవూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి అన్నారు. ఈ నెల 24న ఆయన కోవూరు నియోజకవర్గంలోని లేగుంటపాడు, పోతిరెడ్డిపాళెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తూ, చంద్రబాబు తీరును దుయ్యబట్టారు. పొరపాటున ఆయన అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు, వలంటీర్ల వ్యవస్థ రద్దయిపోయి, మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయన్నారు. ప్రజలు ఇవన్నీ గుర్తుంచుకుని ఎన్నికల్లో టీడీపీని ఓడించాలన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న వైకాపాను గెలిపించాలన్నారు. కరోనా కష్టకాలంలో ప్రతిపక్షాల వారు ఊళ్ళొదిలి వెళ్లిపోతే తాను ప్రజలను ఆదుకుంటూ సేవలు చేశానన్నారు. ఎన్నికల్లో కోవూరు నుంచి పోటీచేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## • నామినేషన్లు



ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు నగర తెదేపా అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న పొంగూరు నారాయణ



సర్వేపల్లి వైకాపా అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి



నెల్లూరు నగర వైకాపా అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న ఖలీల్ అహ్మద్




నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న కొప్పోలు రాజు



# జయహో!..

సమోన్నత వ్యక్తిత్వానికి
సముచిత సత్కారం

మహిమాన్విత మానవత్వానికి
మహోన్నత గౌరవం

అనన్య సామాన్యునికి
అసామాన్య పురస్కారం



అలుపెరుగని బాటసారి
స్వార్థమెరుగని పరోపకారి
ప్రతిభాశాలి, స్నేహశీలి
మా పెద్దాయన

## ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు

భారత ప్రభుత్వం ప్రకటించిన
అత్యంత ప్రతిష్టాత్మక గౌరవం
**'పద్మవిభూషణ్'**
స్వీకరించిన శుభతరుణంలో
**ఆత్మీయ శుభాకాంక్షలు.**

**బద్వేలు సుబ్బారెడ్డి**

VAMSIRAM BUILDERS
Hyderabad



### కనీస గౌరవం లేని..

# బానిస బతుకులు

## ఉద్యోగులు, ఉపాధ్యాయుల దుస్థితిపై ఆ సంఘం నేత ఆవేదన

రాష్ట్రంలో వైకాపా పాలనలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పరిస్థితి పరమ దయనీయంగా ఉందంటూ ఆ సంఘం నేత, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పింఛనర్ల ఐక్యవేదిక ఛైర్మెన్ సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరులో ఇటీవల జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమకు హక్కుగా వస్తున్నవాటిని కూడా ప్రభుత్వాన్ని అడిగేందుకు భయపడిపోతున్నారని, అదేమని ప్రశ్నిస్తే ఆయా సంఘాలపై ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని ఆందోళనగా చెప్పారు. జీతాలు ఒకటవ తేదీ ఇవ్వండయ్యా అని అడిగినవారిపై కూడా ప్రభుత్వం వెంటాడి మరీ కేసులు పెట్టడం కంటే ఘోరం ఇంకేముందన్నారు. గత అయిదేళ్ళుగా వైకాపా ప్రభుత్వంలో ఉద్యోగులను, ఉపాధ్యాయులను అత్యంత దారుణమైన స్థితిలోకి నెట్టేశారన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ రంగాల్లో అపరిమితంగా సమస్యలు పేరుకుపోతున్నా పట్టించుకునే వారు లేరన్నారు. అనంతరం, పలు డిమాండ్లతో కూడిన తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాజీ పఠాన్, కో-ఛైర్మెన్ కె.హరికృష్ణ, జిల్లా శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మొన్నటిదాకా తిట్టి..

# ఇప్పుడు ఆ పార్టీలోనే చేరాడు

## - మనుక్రాంత్‌పై జనసేన నాయకుని ధ్వజం



జనసేన పార్టీలో ఉంటూ మొన్నటిదాకా వైకాపాను తిట్టిన మనుక్రాంత్‌రెడ్డి ఇప్పుడు అదే వైకాపాలో చేరడం సిగ్గుచేటని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ ధ్వజమెత్తారు. ఇటీవల ఆయన నెల్లూరులోని జనసేన కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ, వైకాపా హయాంలో రాష్ట్రం నేరస్తులకు అడ్డాగా మారిపోయిందని, రాష్ట్రంలోని ప్రకృతి సంపదనంతా అడ్డగోలుగా దోచేసుకుంటున్నారని వైకాపా నాయకులను తూర్పార బట్టిన మనుక్రాంత్, వైకాపా తీర్థం పుచ్చుకుని ఇప్పుడు టీడీపీ- బీజేపీ-జనసేన కూటమిపై ఆరోపణలు చేయడం హాస్యాస్పద మన్నారు. వైకాపాలో ఎవరు చేరినా, వాళ్ళు రాసిచ్చే స్క్రిప్ట్ చదవాల్సిందే తప్ప ఎలాంటి స్వేచ్ఛ ఉండదన్నారు. జిల్లా పార్టీలో నాయకునిగా ఉంటూ, తమ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేసి మనుక్రాంత్ వైకాపాలో చేరడం దారుణమన్నారు. ప్రజలు ఎన్డీఏ కూటమిని ఆదరిస్తున్నారని, రాష్ట్రాభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని మనుక్రాంత్ గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు కారంపూడి కృష్ణారెడ్డి, చిరంజీవి యువత నాయకులు ఏటూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వేద విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో..

# 28న ఉపన్యాస ధారావాహిక

చెన్నై-టీనగర్‌లో ఉన్న వేద విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 28న ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు 148వ ఉపన్యాస ధారావాహిక కార్యక్రమం ఏర్పాటుచేశామని ఆ వేదిక అధ్యక్ష కార్యదర్శులు జెకె రెడ్డి, కందనూరు మధు తెలిపారు. ఆరోజున 'ప్రాచీన కావ్య సాహిత్యంలో ఆధునిక వైద్యాంశాలు' అనే అంశంపై ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. ఏ.వి దక్షిణామూర్తి (గుంటూరు) ప్రసంగిస్తారని, చెన్నైలోని కృష్ణాహాల్ -ఆంధ్రాక్లబ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సాహిత్యాభిమానులు, సారస్వతవేత్తలు అందరూ వచ్చి జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

### మిమ్మల్నే నమ్ముకున్నా..

# ఆశీర్వదించండి

## సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు సోమిరెడ్డి విన్నపం



'ఇవే నా చివరి ఎన్నికలు..నా జీవితంలో సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశా. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒకే సిద్ధాంతం, ఒకే పార్టీ, ఒకే నియోజకవర్గాన్ని నమ్ముకున్నా. ప్రజల కోసం ఆస్తులన్నీ అమ్ముకుని పోరాడుతున్నా. ఈ పోరాటంలో ఎంతోమంది యోధానుయోధులతో పోరాడా.. పలుసార్లు ఓడిపోయినా నియోజకవర్గాన్ని వదలలేదు. డబ్బులు లేకపోయినా సరే, పట్టువదలని విక్రమార్కుడిలా చంద్రబాబునాయుడును ఒప్పించుకుని మరోసారి పోటీలో దిగుతున్నా.. మిమ్మల్నే నమ్ముకున్నా...ఆదరించండి, ఆశీర్వదించండి"..అంటూ టీడీపీ సీనియర్ నాయకుడు, మడమ తిప్పని పోరాటయోధుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పొదలకూరుకు వచ్చినప్పుడు భారీ ఎత్తున జరిగిన సభలో, చంద్రబాబు సమక్షంలో సోమిరెడ్డి మాట్లాడుతూ, తాను రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు పోగొట్టుకున్నానే కానీ, కాకాణి గోవర్ధన్‌రెడ్డిలా దోచుకోలేదన్నారు. తనకు ఇవే చివరి ప్రత్యక్ష ఎన్నికలని, ఇకపై పోటీ చేయనని అంటూ, తనపై నమ్మకంతో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సర్వేపల్లి అభ్యర్థిగా తననే ఎంపిక చేశారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. కాకాణి ఈ అయిదేళ్లలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని అవినీతి అక్రమాలతో అందినకాడికి దోచేసుకున్నాడని, అక్రమ మైనింగ్‌తో ప్రకృతి వనరులను కొల్లగొట్టారని, అవినీతి డబ్బుతో పెద్దపెద్ద భవంతులు కట్టుకున్నాడని సోమిరెడ్డి దుయ్యబట్టారు. అలాంటి వ్యక్తికి రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని, అవినీతిని ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా సర్వేపల్లి ప్రజలకు అండగా నిలబడాలని నిర్ణయించుకుని ఏళ్ల తరబడిగా పోరాడుతున్నానని, జీవితమంతా మీకోసమే పనిచేస్తానని ఆయన సర్వేపల్లి ప్రజలనుద్దేశించి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని, గతంలో టీడీపీ హయాంలోనే సర్వేపల్లి నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందని ఆయన గుర్తుచేశారు. ప్రజలు రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని, మళ్ళీ చంద్రబాబునాయుడును ఆశీర్వదించి, ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సోమిరెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ వస్తేనే..రాష్ట్రాభివృద్ధి

## ప్రాంతీయ పార్టీలతో ప్రయోజనం లేదు

### నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పోలు రాజు



ప్రాంతీయ పార్టీల ద్వారా రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం ఉండదని, జాతీయపార్టీలతోనే రాష్ట్రాభివృద్ధికి బాటలు వేసుకోగలమని ప్రజలు గుర్తించాలని నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పోలు రాజు చెప్పారు. ఇటీవల ఆయన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డితో కలిసి, నెల్లూరులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధరలు కావాలన్నా, నీటిపారుదల రంగంలో పురోగతి సాధించుకోవాలన్నా, ఇలా ఏ రంగంలోనైనా అభివృద్ధి కావాలంటే ప్రజలు జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌ను తప్పకుండా ఆశీర్వదించాలని ఆయన కోరారు. దేశంలో, రాష్ట్రంలో విద్యను ఒక పెద్ద వ్యాపారంగా మార్చారని, పేదవారికి విద్య అందుబాటులో లేకుండా చేస్తున్నారని, ప్రతి పేదవాడికి విద్య ఉచితంగా అందాలంటే అది ఒక్క కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. నెల్లూరుజిల్లా కలెక్టర్‌గా నాలుగేళ్లపాటు పనిచేసిన అనుభవం ఉంది కనుక, జిల్లాలో ప్రజల సమస్యలపై తనకు అవగాహన ఉందని, ప్రజల కష్టాలు తీర్చడం కోసం తాను పనిచేసేందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆయన జిల్లా ప్రజలనుద్దేశించి అన్నారు. తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ధనార్జనే ధ్యేయంగా ఈ ఎన్నికల్లో పోటీకి దిగారని, అలాంటివారికి ప్రజలు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్‌గా ప్రజలకు ఎంతో సేవలందించిన కొప్పోలు రాజు కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేస్తున్నారని, ఆయన్ను గెలిపించుకుంటే జిల్లా ఎంతగానో అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

## టూకీగా...



### వేదగిరి నరసింహస్వామికి వసంతోత్సవం

నెల్లూరు రూరల్ మండలం వేదగిరిలో వెలసివున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ఇటీవల చైత్ర మాస వసంతోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉత్సవమూర్తులకు పూజలు, అభిషేకం, పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఇఓ గిరికృష్ణ పర్యవేక్షణలో, కె. ఆనందకుమార్-శారద దంపతుల (హైదరాబాద్) ఉభయకర్తృత్వంలో ఈ వేడుకలు జరిగాయి.

### ఆదూరుపల్లిలో పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

చేజర్ల మండలం ఆదూరుపల్లి వద్ద ఇటీవల 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయి మంటలు వ్యాపించడంతో గ్రామస్తులు వెంటనే పొదలకూరు అగ్ని మాపకదళం వారికి సమాచారం ఇవ్వడంతో, వాళ్ళొచ్చి మంటలు ఆర్పారు. అధిక లోడ్ వల్ల ప్రమాదం జరిగిందని విద్యుత్‌శాఖ సిబ్బంది చెప్పారు.

### మనుబోలులో రత్నమ్మ టీచర్‌కు సన్మానం

మనుబోలు జడ్పీ బాలుర ఉన్నతపాఠశాల సోషల్ టీచర్‌గా 40 ఏళ్ల పాటు అంకితభావంతో పనిచేస్తూ, ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు రత్నమ్మ ఈనెల 22న ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆ స్కూల్ హెడ్మాస్టర్ దేవిడ్, పేరెంట్స్ కమిటీ తరపున ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు చెప్పారు.

### సంగం లైబ్రరీ.. ఎప్పుడు కూలుతుందో ఏమో!

మండల కేంద్రమైన సంగంలో ఉన్న శాఖా గ్రంథాలయం శిథిలావస్థకు చేరింది. రేపోమాపో కూలిపోతుందేమో అన్నట్లుంది దాని పరిస్థితి. ఈనెల22 పైకప్పు మీద నుంచి పెచ్చులూడి పడడంతో స్థానికులు భయాందోళన చెందుతు న్నారు. ఎవరికీ ఏ ప్రమాదం జరక్క ముందే అధికారులు పరిశీలించి, వెంటనే ఆ లైబ్రరీని బాగుచేయించాలని కోరుతున్నారు.

### బుచ్చిలో మద్యం దుకాణానికి అగ్నిప్రమాదం

బుచ్చి నగర పంచాయతీలో పెట్రోల్‌బంకు వద్ద ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం ఈనెల 22న అగ్నిప్రమాదానికి గురైంది. సమాచారం తెలుసుకున్న వెంటనే అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలు ఆర్పారు. ప్రమాద కారణాలను అధికారులు ఆరా తీస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా?.. ఇంకేదైనా కారణమా? అనేది తేలాల్సి ఉంది.

### వరికుంటపాడులో సాయినాథునికి విశేషపూజలు

వరికుంటపాడులో కొలువైవున్న శ్రీ షిర్డీ సాయినాథునికి ఈనెల 22న విశేష పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు సుంకర వెంకటాద్రి-సుజన దంపతుల దాతృత్వంలో నిర్మించిన ఈ సాయిమందిరం 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారికి పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం, నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.

### నార్త్ రాజుపాళెంలో మజ్జిగ చలివేంద్రం

ఈ ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కొడవలూరు మండలంలోని నార్త్ రాజుపాళెం గ్రామంలో మహాలక్ష్మమ్మ సేవా సమితి అధ్యక్షుడు చీపినేని బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 21న మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేశారు. గ్రామ ప్రధాన కూడలి వద్ద దీనిని ఏర్పాటుచేయడంతో, నిత్యం ఎంతోమంది ప్రజలకు ఈ చలివేంద్రం బాగా ఉపయోగపడుతోంది.

### రాపూరులో గ్రామదేవతకు విశేష పూజలు

రాపూరు గ్రామదేవత రాపూరమ్మవారి కొలుపు ఉత్సవాన్ని ఇటీవల గ్రామస్తులు వేడుకగా జరుపుకున్నారు. ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీ. రాపూరు, చుట్టుపక్కల ప్రజలు పెద్దసంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

### మరుపూరులో ఇంట్లోకి దూసుకెళ్ళిన కారు

పొదలకూరు మండలం మరుపూరు గ్రామంలో ఈనెల 21న రోడ్డుపై వేగంగా వస్తున్న ఒక కారు అదుపుతప్పి, అక్కడున్న ఎస్టీకాలనీలోని ఓ ఇంట్లోకి దూసుకువెళ్ళడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అయితే, కారు ఆ ఇంటి బాత్‌రూమ్‌ను ఢీకొనడం, ఆ సమయంలో అక్కడెవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.



# విజ్ఞతతో ఓటు వేయాలి

## 'పద్మవిభూషణ్' వచ్చిన సందర్భంగా ఢిల్లీలో ఆత్మీయ సమావేశంలో వెంకయ్యనాయుడు పిలుపు

- నా బలం, బలగం, ఐశ్వర్యం మిత్రులే
- మళ్ళీ రాజకీయనాయకుడిగా వచ్చే ఆలోచన లేదు

రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రజ లంతా విజ్ఞతతో వినియోగించుకోవటం ద్వారా ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చెయ్యగలమని భారత దేశ పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ప్రజలంతా ఓటు వేయటంతో పాటు వారి బంధువులు, మిత్రులు కూడా ఓటు వేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఏప్రిల్ 22న రాష్ట్రపతి భవన్‌లో "పద్మవిభూషణ్" పురస్కారం స్వీకరించిన సందర్భంగా మరుసటిరోజు ఢిల్లీలోని వెంకయ్య నివాసంలో వారి మిత్రులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మిత్రులే తన బలం, బలగం, ఐశ్వర్యం అన్న ఆయన, చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి, కుటుంబం ఇబ్బందుల్లో పడినప్పుడు తమ తాత తనకు అండగా నిలిస్తే... ఆ తర్వాత పాఠశాల, కాలేజీ స్థాయి మొదలుకుని ఎమర్జెన్సీ సమయంలోనూ, ప్రజా జీవితంలోనూ మిత్రులే అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ప్రజాజీవితంలో అందించిన సేవలు, కట్టుబడిన విలువలకు ప్రభుత్వం అందించిన గుర్తింపుగా 'పద్మవిభూషణ్' పురస్కారాన్ని భావిస్తానన్న ఆయన, జీవితాంతం దేశసేవలో ముందుకు కొనసాగాలన్న తమ ఆలోచనలకు ఈ సత్కారం మరింత శక్తిని అందించిందన్నారు.

ఉపరాష్ట్రపతిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో సేవలు అందించిన తర్వాత మళ్లీ రాజకీయ పదవుల్లో సేవలు అందించాలన్న అభిమతం తనకు లేదన్న వెంకయ్య, ఈమధ్య ప్రజా జీవితంలో తాను చురుగ్గానే ఉంటున్నానని పేర్కొన్నారు. జీవితంలో కొన్ని విలువలకు, నియమాలకు బద్ధులమైన ఉండాలన్న ఆయన, ప్రస్తుతం ప్రజలతో మమేకం కావటం, వారి అభిప్రాయాలను తెలుసుకోవటంతో పాటు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వాలకు తెలియజేయటమే పరమావధిగా ముందుకు సాగుతున్నానని అన్నారు.

ఇటీవల ప్రజాజీవితంలో ఉన్న వారు నియమనిబద్ధతలకు తిలోదకాలు ఇవ్వటం ఆందోళన కలిగిస్తోందన్న ఆయన, మొన్నటి వరకూ ఒక పార్టీలో ఉండి, ఆ పార్టీ నాయకుణ్ని పొగిడి... పార్టీ మారి మళ్లీ అదే నాయకుణ్ని విమర్శించటం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ మారటంలో తప్పు లేదని, అయితే పార్టీ పదవికి రాజీనామా చేసి, ముందుకు సాగాలని సూచించారు.

ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య విధానం భారతదేశ సొంతమన్న ఆయన, భారత దేశం సూపర్ పవర్‌గా మారుతున్న తరుణంలో ఈ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసు కునేలా అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని సూచించారు.

ఈ ఆత్మీయ వేడుకలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, వెంకయ్య నాయుడి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.









Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Magunta Layout, NELLORE-3. Cell: 9866314741. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Managing Editor : **T.BHARATHI REDDY,** Sub-Editor : **MADDURU SRINIVASULU.** e-mail: lawyerpatrika@gmail.com